RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 175 ISSUE NO : 175 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శుక్రవారం, జనవరి, 2, 2026 Friday,January,2,2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

### జనవరి 31 వరకు జాతీయ రహదారి

## భద్రతా మాసోత్సవాలు

### - హాజరైన మంత్రి పొన్నం




హైదరాబాద్,తెలంగాణ దిశ : ఖైరతాబాద్ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు- 2026 01.01.26 - 31.01.26 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జేటీసీలు, డీటీసీలు, ఆర్టీఏ సభ్యులు నవీన్, సురేష్ లాల్ ఇతర ముఖ్య అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అధికారులకు స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హెల్మెట్ లు బహుకరించారు. మాసోత్సవాల సంబంధించిన పోస్టర్, వాహనాల స్టిక్క ర్స్, విద్యార్థుల అవగాహన బుక్స్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ రిలీజ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### స్విట్జర్లాండ్ పేలుడు ఘటన..

## 40కి చేరిన మృతుల సంఖ్య



క్రాన్స్ మోంటానా:నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్ లో పెను విషాద ఘటన చోటుచేసుకుంది. బార్ లో న్యూ ఇయర్ వేడుకలు జరుగుతుండగా.. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 1.30 గంటలకు భారీ శబ్దంతో పేలుడు జరిగింది. స్పాట్ కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో బార్ లో 100 మందికి పైగా ప్రజలు ఉన్నట్లు స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఉన్న బార్ లో జరిగిన ప్రమాదంలో మ ృతుల సంఖ్య 40కి చేరిందని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. పోలీసులు, రెస్క్యూ టీమ్స్, అగ్నిమాపక సిబ్బంది స్పాట్ కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



### భారీగా పెరగనున్న సిగరెట్, పాన్ మసాలా

## ధరలు

న్యూఢిల్లీ,జనవరి,1: కొత్త ఏడాదిలో సిగరెట్, పాన్ మలాసా ప్రియులకు కేంద్రం షాకిచ్చింది. ఫిబ్రవరి 1 నుంచి వీటి ధరలు భారీగా పెరగనున్నా యి. సిగరెట్, పాన్ మసాలాపై 40 శాతం జీఎస్టీ, బీడీలపై 18 శాతం జీఎస్టీ వర్తిస్తుందని కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్ పెంపుతో పాటు.. పొగాకు సంబంధిత ఉత్పత్తులకు అదనంగా ఎక్సైజ్ సుంకం విధించింది. ఇవికూడా ఫిబ్రవరి1 నుంచి అమల్లోకి రానున్నది. తయారీ కేంద్రాల ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి సెస్ చెల్లించ వలసి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది.

### లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన

## సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి,1:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్‌కు ఆయన సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా గవర్నర్‌కు శాలువా కప్పి పుష్పగుఛరే, జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ కాసేపు చర్చించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, విజయాలు, సంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. 2026 సంవత్సరం తెలంగాణ పురోగతిలో అదుతేమైన మైలు రాళ్లను అధిగమిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



### డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో

## హల్ చల్..

హైదరాబాద్,తెలంగాణ దిశ : జిల్లాలో నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఓ వాహనదారుడు హంగామా సృష్టించాడు. కరీంనగర్ జిల్లా తెలంగాణ చౌక్ వద్ద బుధవారం రాత్రి పోలీసులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వాహనాన్ని ఆపి బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించేందుకు ప్రయత్నించగా, సంబంధిత వాహనదారుడు అందుకు నిరాకరించాడు. పరీక్ష చేయించుకోబోనంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగిన అతడు దురుసుగా ప్రవర్తించాడు. అధికారులు ఎంతగా నచ్చజెప్పినా వినిపించుకోకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు అతని వాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిబంధనల ఉల్లంఘన కింద కేసు నమోదు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తప్పవని, ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు చేపడుతున్నామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటన అక్కడ కొంతసేపు కలకలం రేపింది

### న్యూ ఇయర్ వేడుకల్లో

## ఈగల్ టీమ్ పంజా..

### 60 పబ్బుల్లో రెయిడ్స్



హైదరాబాద్,తెలంగాణ దిశ : న్యూ ఇయర్ వేడుకలపై ఈగల్ టీమ్ పంజా విసిరింది. డిసెంబర్ 31 రాత్రి హైదరాబాద్ పబ్బుల్లో ఈగల్ బ ృందాలు సోదాలు నిర్వహించాయి. 60 పబ్స్ పై రెయిడ్స్ నిర్వహించగా ఇద్దరు డీజేలు సహా ముగ్గురికి డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది. దీంతో జూబ్లీహిల్స్, నార్సింగ్ పీఎస్ లలో వారిపై కేసులు నమోదు చేశారు. కాగా డిసెంబర్ 31 రాత్రి డ్రగ్స్ లేకుండా వేడుకలు జరు పుకోవాలని ఈగల్ టీమ్ ముందుగానే నగర వాసులను హెచ్చరించింది. డ్రగ్స్ వినియోగిస్తే కటకటాల పాలు కావా ల్సిందేనని హెచ్చరించారు. ముందుగా చెప్పినట్లుగానే పబ్ లపై కొరడా ఝుళిపించింది. డ్రగ్స్ వినియోగించి పా జిటివ్ వచ్చిన వారిపై కేసులు నమోదు చేసింది. డ్రగ్స్ వినియోగించిన వారిని అదుపులోకి తీసుకున్న అధి కారులు ఆ డ్రగ్స్ ఎక్కడి నుంచి కొనుగోలు చేశారు?



## ఇదీ..

### హైదరాబాద్ అంటే..

### సీపీ సజ్జనార్

హైదరాబాద్,,తెలంగాణ దిశ :2026 నూతన సంవత్స రా నికి అందరూ ఎంతో గ్రాండ్‌గా స్వాగతం పలికారు. న్యూఇయర్ సెలబ్రేషన్ సందరంగా పోలీసులు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందుస్తుగానే ప్రజలను అలెర్ట్ చేశారు. దీంతో గత రాత్రి న్యూఇయర్ సెలబ్రేషన్స్ ఎలాంటి గొడవలు, ప్రమాదాలు లేకుండా ప్రశాంతంగా ముగి శాయి. దీనిపై సీపీ సజ్జనార్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. హైదరాబాద్‌కు ధన్యవాదాలు చెబుతూ.. ప్రమాదాల్లేని నూతన సంవత్సరం అంటూ పోస్ట్ చేశారు. న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయన్నారు.

### 2028లో కేసీఆర్‌ని సీఎంగా చేయడమే

## బీఆర్ఎస్ లక్ష్యం..

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,తెలంగాణ దిశ : క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని ఆరోపించారు.
పండగ పూట కూడా రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం చల్లటి చలిలో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని దుయ్యబట్టారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.



### తిరుమల శ్రీవారిని

### దర్శించుకున్న

## డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,,తెలంగాణ దిశ : తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం పలకగా, అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క, రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని, ఆర్థికంగా బలంగా అభివ ృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ము ఖ్యంగా తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివ ృద్ధి సాధించాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఆయన ఈ సందరరేగా కోరుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్, జమ్మూ, కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హాలు శ్రీవారిని దర్శించుకున్న తర్వాత మీడియా ముందుకు వచ్చి, దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సైబరాబాద్ సీపీఓలో నూతన సంవత్సరం వేడుకలు

## - ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

## - సైబరాబాద్ సీపీ డాక్టర్ రమేష్



**శేరిలింగంపల్లి, జనవరి 01,(తెలంగాణ దిశ) :**సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని ఆడిటోరియంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, డీసీపీలు, పోలీస్ సిబ్బందితో కలిసి వేడుకల నిర్వహించారు. ఈ సందరరేగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందరరేగా ముందస్తు ప్రణాళికతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించిన సిబ్బందిని ముందుగా సీపీ అభినందించారు. పోలీస్ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.

ప్రజలందరికీ సీపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమేడ్చల్ డీసీపీఎన్.కోటిరెడ్డి, బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్బీడీసీపీ వైవీఎస్ సుధీంద్ర, విమెన్, చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీసృజన కర్ణం,ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్,మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహార్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# టీడబ్ల్యూజెఎఫ్ మీడియా డైరీ ఆవిష్కరణ







**హైదరాబాద్, జనవరి 01, (తెలంగాణ దిశ) :**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజెఎఫ్) రూపొందించిన 2026 సంవత్సరం మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ గురువారం హైదరాబాద్ లోని లోక్ భవన్(రాజ్ భవన్)లో ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఫెడరేషన్ సంఘం గురించి, మీడియా డైరీ గురించి గవర్నర్ కు వివరించారు. మీడియా డైరీని పరిశీలించిన గవర్నర్ జిషు?దేవ్ వర్మ మాట్లాడుతూ, సమగ్ర సమాచారంతో రూపొందించిన ఈ మీడియా ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. మీడియా డైరీ రూపొందించి ఫెడరేషన్ ప్రతినిధులను గవర్నర్ అభినందించారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె. ఉదయ భాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంకలు టీడబ్ల్యూజెఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రికి, స్పెషల్ కమీషనర్ లకు పూల బొకేలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# బార్న్ ఫర్ పూర్ పీపుల్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ

**ఏఎస్ రావునగర్, జనవరి 01, (తెలంగాణ దిశ) :**బోర్న్ ఫర్ పూర్ పీపుల్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి క్యాలెండర్ ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా సోమన్న సేన నేత పుల్లూరి రాజేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న లక్ష్యంతో నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసం క ృషి చేస్తున్న సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి నిండు నూరేళ్లు సంపూర? ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పేదల సేవే తన జీవిత లక్ష్యమని, "బార్న్ ఫర్ పూర్ పీపుల్ " అనే నినాదం కేవలం మాటలలో కాకుండా ఆచరణలో చూపిస్తున్న నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం విద్య, వైద్యం, ఉపాధి, ఆహార సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ పేదల పాలిట వరంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ క్యాలెండర్ ద్వారా పేదల పట్ల ఆయనకు ఉన్న బాధ్యతను, సేవా భావాన్ని మరోసారి గుర్తు చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. సమాజంలో సేవా దృక్పథం ఉన్న నాయకులు ముందుకు రావాల్సిన




అవసరం ఉందని, అటువంటి వారికి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, సోమన్న సేన కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందరరేగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. కుమార్ కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## - ముప్పై మంది చిన్నారులకు కొత్త దుస్తుల పంపిణీ



**ఏఎస్ రావునగర్, జనవరి 01 :**ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు షేర్ మణెమ్మ జమ్మిగడ్డకు చెందిన 30 మంది చిన్నారులకు కొత్త దుస్తులను పంపిణీ చేసి మానవత్వానికి మారు పేరుగా నిలిచారు. అనంతరం తన స్వగృహంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులతో కలిసి ఆనందంగా నూతన సంవత్సరాన్ని జరుపుకున్నారు. ఈ సందరరేగా చిన్నారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా షేర్ మణెమ్మ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబానికి, ముఖ్యంగా చిన్నారులకు సంతోషాన్ని, ఆశలను నింపాలని ఆకాక్షించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ పెద్దలు, మహిళలు, యువత పాల్గొని షేర్ మణెమ్మను అభినందించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువవుతున్నారని కొనియాడారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గంప కృష్ణ గుప్త

## - నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కుషాయిగూడ వైష్ణవి ఎన్‌క్లేవ్ అధ్యక్షులు గంప కృష్ణగుప్త

**కుషాయిగూడ, జనవరి 01, (తెలంగాణ దిశ) :**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కుషాయిగూడ వైష్ణవి ఎన్‌క్లేవ్ అధ్యక్షులు గంప కృష్ణ గుప్త గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఆయన కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సానుకూలత, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకు వచ్చాయని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. అలాగే,కాలనీలు, నివాస ప్రాంతాల అభివ ృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ అధ్యక్షులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసు కెళ్లడంలో కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ముందుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# భక్తులతో కిటకిటలాడిన శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయం





**కుషాయిగూడ, జనవరి 01, (తెలంగాణ దిశ) :**నూతన సంవత్సరం 2026 జనవరి 1వ తేదీ గురువారం రోజున శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందరరేగా స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి దంపతులు, బండారి నీలంరెడ్డి దంపతులు,దేవాలయం మాజీ చైర్మన్ సంకురి శ్రీనివాస్ గౌడ్, కాలనీ కమిటీల సమాఖ్య (సిసిఎస్) అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, పాత్రికేయులు మెరుగు చంద్రమోహన్, బెలిదె అశోక్, శనిగరం అశోక్, యావపురం రవి, ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా వీరశైవ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ









**కాప్రా, జనవరి 01, (తెలంగాణ దిశ) :**కాప్రా వీరశైవ సమాజం నూతన సంవత్సరం - 2026 క్యాలెండర్ గురువారం కాప్రా విజయ హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు కొప్పునూరి బసప్ప, రాష్ట్ర అధ్యక్షులు దినేష్ పాటిల్, రాష్ట్ర సంఘం క్రమ శిక్షణ సంఘం చైర్ పర్సన్ కర్లీ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాచప్ప ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోకాపేట్‌లో నిర్మిస్తున్న భవనానికి 'వీరశైవ లింగాయత్ లింగ బలిజ బసవ భవన్' అని నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా, మండల స్థాయిల్లో వీరశైవుల కోసం ప్రత్యేక సామాజిక భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాప్రా సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహాత్మా బసవేశ్వర విగ్రహ నిర్మాణానికి రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కాప్రా సమాజం గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం, అధ్యక్ష, కార్యదర్శులు ప్యాట్ జ్ఞానేశ్వర్, గంగా ఈశ్వరయ్య, కాప్రా కాలనీల సమాఖ్య ప్రతినిధి ఎంపల్లి పద్మారెడ్డి, వీరశైవ సమాజం సభ్యులు కత్తి శివానంద్, సిద్దేశ్వర, రాజేశ్వర్, మస్కరి శివ,జగదీష్, సాయి, రామ్ శెట్టి, చంద్రశేఖర్, మటం శివ, యావపురం రవి, గంగా శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దర్శనం కోసం పోటెత్తిన భక్తజనం



**కీసర, జనవరి 01, (తెలంగాణ దిశ):** ఆంగ్ల నూతన సంవత్సరం సంధర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దర్శనం కోసం భక్తజనం పోటెత్తారు. ఉదయం స్వామి వారికి నవకల శాభిషేకం నిర్వహించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లక్ష తులసి పుష్పార్చన జరిగింది. స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం నుండే దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవ పందిరి, ఉచిత ప్రసాద పంపిణీ చేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు, దేవాలయానికి సహకారంఅందించిన పోలీస్, ట్రాఫిక్ పోలీస్,పారిశుద్ధ్య కార్మికులు, ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఆలయ నిర్వాహకులుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ, ధర్మకర్త శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.







## నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి...

# బాధితులకు పరామర్శ...

**కుత్బుల్లాపూర్, జనవరి 01, (తెలంగాణ దిశ) :**జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్ లో రాత్రి 17 మంది కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా మద్యం తాగి బిర్యాని తిన్న 17 మంది అస్వస్థత కి గురయ్యారు.వీరిలో పాండు (53)మృతి చెందగా.. 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లారు.

వీరిని చికిత్స నిమిత్తం నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి పరామర్శించారు.

ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, గఫర్, రహీం, చందు, రాంచందర్, అమీర్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అభద్రత..!?

సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కోటి ఆశలతో ఆ రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని స్థితి నెలకొంటోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు కొద్దిరోజుల క్రితం చేసిన ప్రకటన ఈ పరిస్థితికి తాజా నిదర్శనం. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట! ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు! దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను ఆ సంస్థ చెబుతోంది. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఏమైనప్పటికీ, సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై గళం విప్పాలి!



జనవరి ఒకటి నూతన సంవత్సరం సందర్భంగా కుషాయిగూడ సుభాష్ నగర్ కాలనీలో మహిళలు రంగవల్లులను తీర్చిదిద్దుతున్న దృశ్యం

# నూతన సంవత్సర వేడుకలలో పెను విషాదం..!


## - ఒకరు మృతి...16 మంది తీవ్రంగా అస్వస్థత

**కుత్బుల్లాపూర్, జనవరి 01, (తెలంగాణ దిశ):**జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో నూతన సంవత్సర వేడుకలు పెను విషాదంగా మారాయి. 2026 కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ బుధవారం రాత్రి స్థానికంగా ఉండే 17 మంది స్నేహితులు, బంధువులు కలిసి ఒక బృందంగా వేడుకలు జరుపుకున్నారు. అయితే, ఈ ఆనందం కాసేపట్లోనే ఆవిరైపోయింది. ఈ వేడుకల్లో అందరూ కలిసి మద్యం సేవించి, అనంతరం చికెన్ బిర్యానీ తిన్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒకరితర్వాత ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపు నొప్పి, తలతిరగడం వంటి లక్షణాలతో వారంతా అపస్మారక స్థితికి చేరుకున్నారు. మొత్తం 17 మందిలో 16 మంది తీవ్రంగా అస్వస్థతకు గురికాగా..వీరిలో పాండు (53) అనే వ్యక్తి ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన 15 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వారిని తక్షణమే సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఇద్దరు రామ్ దేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వారంతా ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈప్రమాదానికి ప్రధాన కారణం ఏమిటనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది 'ఫుడ్ పాయిజనింగ్' లేదా 'కల్తీ మద్యం' వల్ల జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వారు తిన్న బిర్యానీ ఎక్కడ నుంచి తెచ్చారు? అందులో వాడిన పదార్థాలు పాడైపోయాయా? లేక వారు సేవించిన మద్యం కల్తీదా? అనే కోణంలో జగద్గిరిగుట్ట పోలీసులు విచారణ చేపట్టారు.

క్లూస్ టీం సభ్యులు ఘటనా స్థలం నుంచి ఆహారం, మద్యం నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఒకేసారి 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లడం, ఒకరు మృతి చెందడంతో భవానీనగర్ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

నూతన సంవత్సర ఆరంభంలోనే ఇలాంటి ఘటన జరగడం పట్ల స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి వద్ద బాధితుల బంధువుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుల రక్త నమూనాల నివేదిక వస్తేనే ఈ విషాదానికి అసలు కారణం తెలుస్తుందని వైద్యులు వెల్లడించారు.


# వైజాగ్ లో రహేజ పెట్టుబడులు



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :**విశాఖలో ఇదివరకే గూగుల్, టీసీఎస్ డేటా సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాయి. పలు కొత్త సంస్థలు, ఐటీ కంపెనీలు నగరానికి వస్తే త్వరలోనే విశాఖ రూపురేఖలో మారనున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్ విశాఖలో ఇన్వెస్ట్ చేయడానికి నిర్ణయం తీసుకుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఐటీ సంస్థలకు అవసరమైన వాణిజ్య, నివాస భవనాల సముదాయాలు నిర్మించేందుకు రహేజా సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వస్తుందిఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి వీలుంటుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ.2,172.26 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. మధురవాడ ఐటీ హిల్ నంబరు-3లో 27.10 ఎకరాలు భూమిని ప్రాజెక్టు కోసం కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 9,681 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని రహేజా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలో పేర్కొంది.విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఢిల్లీలో సంస్థ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గూగుల్ సంస్థ ఏపీలో ఏకంగా 1.33 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభంతో పలు ఐటీ, దాని అనుబంధ సంస్థలు నగరానికి రాబోతున్నాయి. ఈ సంస్థల ఏర్పాటుకు ఆఫీసు స్థలాలు కావాలి. ప్రస్తుతం మిలీనియం టవర్ 1, 2లో సుమారు 6 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలకు కేటాయించారు. విశాఖకు కొత్తగా రాబోతున్న కంపెనీలకు కార్యాలయ స్థలాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రహేజా సంస్థ చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఆఫీసు కార్యాలయాల కోసం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే భారీ ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి దోహదపడనుంది.మొదటి దశలో 2028 నాటికి వాణిజ్య భవనాలను, నివాస సముదాయాలను 2030 నాటికి పూర్తి చేయాలని రహేజా సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.663.42 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్టు పనులతో 9.59 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబా టులోకి రానుందిరెండో దశలో 2031 నాటికి వాణిజ్య భవనాలను, 2035 నాటికి నివాస సముదాయాలను పూర్తిచేసేందుకు రహేజా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రెండో దశలో రూ.1,418.84 కోట్లు వెచ్చించనుంది. తద్వారా 19.06 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి తెస్తామని సంస్థ ఏపీ ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనల్లో పేర్కొంది.

# అమెరికాకు భారీగా తగ్గిన భారత విద్యార్థులు..



న్యూఢిల్లీ: భారతీయ విద్యార్థులకు అమెరికా విద్యపై మోజు తగ్గుతున్నది. వీసా నిబంధనలు, పెరిగిన వ్యయం, తగ్గిన ఉపాధి అవకాశాల నేపథ్యంలో భారత విద్యార్థులు అమెరికా యూనివర్సిటీలకు బదులుగా యూరప్‌వైపు తమ దృష్టి మరల్చారు. గత రెండేండ్లలో ఉన్నత విద్య కోసం అమెరికాను ఎంచుకొనే భారత విద్యార్థుల సంఖ్య 63% తగ్గినట్టు విద్యారుణాలు అందించే జ్ఞాన్‌ధన్ సంస్థ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. విదేశాల్లో చదువుకోవాలనుకొనే భారత విద్యార్థుల్లో అమెరికాను ఎంచుకొనే వారు 2023లో 54% మంది ఉండగా అది 2025 నాటికి 20 శాతానికి పడిపోయినట్టు ఆ వివరాలు తెలుపుతున్నాయి. అమెరికాలో ఇటీవల అమలులోకి వచ్చిన కఠిన వీసా నిబంధనలు, పెరిగిన ఖర్చులు, విద్యానంతరం ఉపాధి అవకాశాలకు గ్యారెంటీ లేకపోవడం వంటి అంశాలు విద్యార్థులను యూరప్ వైపు మరలుస్తున్నాయని జ్ఞాన్‌ధన్ సీఈవో అంకిత్ మెహ్రా పేర్కొన్నారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు



రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కీలక వ్యాఖ్యలు చేశారు.సుదీర్ఘ కాలంగా సాగుతున్న ఈ పోరాటంతో ఉక్రెయిన్ తీవ్రంగా అలసిపోయిందని, శాంతి కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "అందరిదీ ఒకే కోరిక.. అతను అంతమైపోవాలి" అంటూరష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరణాన్ని ఉద్దేశించి జెలెన్‌స్కీ పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగియా లంటే ఆధిపత్య ధోరణి వీడాలని ఆయన స్పష్టం చేశారు.యుద్ధం ముగిసి శాంతి నెలకొనాలంటే రష్యా తన బలగాలను వెనక్కి తీసుకోవాలని జెలెన్‌స్కీ డిమాండ్ చేశారు. రష్యా గనుక వెనక్కి తగ్గినట్లయితే, తూర్పు ఉక్రెయిన్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని కూడా వెనక్కి తీసుకుంటామని ఆయన ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. రష్యా దురాక్రమణను ఆపితేనే ఉక్రెయిన్ కూడా తన రక్షణ చర్యలను సమీక్షించుకుంటుందని ఆయన పేర్కొన్నారు. దాడులు ఆగిపోయి, సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు తగ్గడం ద్వారానే శాంతి చర్చలకు మార్గం సుగమం అవుతుందని జెలెన్‌స్కీ బలంగా విశ్వసిస్తున్నారు. వివాదాస్పదంగా ఉన్న తూర్పు ఉక్రెయిన్ ప్రాంతం భవిష్యత్తుపై జెలెన్‌స్కీ ఒక అంతర్జాతీయ పరిష్కారాన్ని సూచించారు. ఆ ప్రాంతం పూర్తిగా అంతర్జాతీయ దళాల పర్యవేక్షణలో ఉండాలని, అప్పుడే అక్కడ భద్రత మరియు పారదర్శకత సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క దేశం పక్షపాతంతో కాకుండా, తటస్థంగా ఉండే అంతర్జాతీయ బలగాలు అక్కడ శాంతిని కాపాడాలని కోరారు. తద్వారా స్థానిక ప్రజలు యుద్ధ భయం లేకుండా తమ సాధారణ జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ఏదైనా శాంతి ఒప్పందం (పీస్ డీల్) కుదిరితే, దానిపై తుది నిర్ణయం తీసుకునే ముందు దేశ ప్రజల అభిప్రాయాన్ని తప్పకుండా సేకరిస్తామని జెలెన్‌స్కీ హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, దేశ భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం అత్యవసరమని ఆయన భావిస్తున్నారు. ప్రజల అంగీకారం లేకుండా ఎలాంటి ఏకపక్ష ఒప్పందాలపై సంతకాలు చేయబోమని ఆయన స్పష్టం చేశారు.

## స్వచ్ఛమైన గాలి..ఆరోగ్యక జీవనం

## కాలుష్యం కట్టడితో సాధ్యం

### స్వచ్ఛాంధ్రలో కలెక్టర్ పిలుపు

**విజయవాడతెలంగాణ దిశ :** స్వచ్ఛమైన గాలితో మనం ఆరోగ్యకరంగా జీవన ప్రయాణం కొనసాగించ వచ్చని.. ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులు వేస్తూ కాలుష్య కట్టడికి సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. క్టోబర్ నెల మూడో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరువూరు మండలం,లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లాకలె క్టర్ డా.జి.లక్ష్మీశ,శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరా వు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం స్థానిక రైతులకు కిలో రూ.10కేవర్మీ కంపోస్టును అందజేశారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అంగన్వా డీ, వైద్య ఆరోగ్యశాఖ, పీఎం సూర్యఘర్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర అ 2047 సాకారా నికి ముందడుగుగా ప్రతిఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసరముందని.. ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించడం, విస్తృతంగా మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడం, పరిశ్ర మల్లో కాలుష్యాన్ని తగ్గించే విధానాలను అనుసరించడం, పంట అవశేషాల్ని కాల్చకుండా నివారించడం వంటివి పాటించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా మూడో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమా లను నిర్వహిస్తున్నా మని, ఇందులో భాగంగా ఈ రోజు క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) ఇతివృత్తంతో కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. మన దైనందిన జీవితంలో పర్యావరణహిత మార్గాల ను అనుసరించడం ద్వారా మన భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అత్యంత విలువైన బహుమతిగా అందిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పే ర్కొన్నారు. ర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. కాలుష్యాన్ని కట్టడి చేయడ ంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో పాటు వివిధ అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా పర్యావరణహితంగా దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుందామని, నిత్య జీవితంలో పర్యావరణహిత విధానాలను అనుసరిద్దామని శాసనసభ్యులు కొలికపూడిశ్రీనివాసరావు పేర్కొన్నారు.

## అపార్ట్ మెంట్ వద్దనుకుంటున్నారోచ్

**హైదరాబాద్‌తెలంగాణ దిశ : కాస్త దూరంగా పోయి అయినా ఇండిపెండెంట్ ఇళ్లే కొనాల నుకునేవారు**చాలా మంది ఉన్నారు. అలాంటి వారి కోసం హయత్ నగర్ హాట్ ఫేవరేట్ గా మారింది. చిన్న బిల్డర్లు 100 చదరపు గజం నుంచి 300చదరపు గజాల వరకు ఇళ్లను నిర్మిస్తున్నారు, ధరలు 45 లక్షలనుంచి 1కోటి వరకు చెబుతున్నారు. హయత్‌న గర్‌చుట్టూ రెసిడెన్షి యల్ ప్లాట్లు ఇంకా అందుబాటులో ధరల్లోనే ఉన్నాయి, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో చదరపు గజానికి ?35,000 నుంచి-50,000 వరకు. పెద్ద అంబర్‌పేట్‌లో -32, 000 నుంచి -54,000 వరకు, పసుమాముల , తట్టి అన్నారంలో ?42,000 నుంచి -60,000 వరకు ధరలు ఉన్నట్లుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు చెబుతున్నారు.హయత్‌నగర్ సమీపంలో భూమి ధరలు ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఎకరానికి-3-4.5 కోట్లు, కొంచెం లోపల ?2-3 కోట్లు. రియల్ ఎస్టేట్ నిపుణులు, రీజియనల్ రింగ్ రోడ్ మరియు రింగ్ రైల్ వంటి అవసర సదుపాయాలు మొదలైన తర్వాత భూమి మరియు రెసిడెన్షియల్ ప్లాట్ ధరలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అపార్టుమెంట్లు కూడా విరివిగా నిర్మిస్తున్నారు. చదరపు అడుగుకు -3,400 నుంచి -4,200 వరకు. డబుల్ బెడ్‌రూ మ్ ఫ్లాట్:-45లక్షల నుంచి -52 లక్షలు. ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: 55 లక్షల నుంచి -65 లక్షలు. రామోజీ ఫిల్మ్ సిటీ చుట్టూ కొన్ని డెవలపర్లు విల్లాలు నిర్మిస్తున్నారు.

## ట్రేడింగ్‌లో మెళకువలంటూ..

# 1.36 కోట్లు కొట్టేశారు



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ట్రేడింగ్‌లో మెళకువలు చెబుతామంటూ సైబర్ నేరాల ముఠా ఓఐటీ ఉద్యోగిని నుంచి 1.36 కోట్లు దోచుకున్నారు. నగరంలో కమలానగర్‌కు చెందిన ఓ ఐటీ ఉద్యోగిని సెప్టెంబర్ నెలలో ఫేస్‌బుక్‌లో ఒక లింక్‌ను క్లిక్ చేసింది. బీఓబీక్యాప్స్ ఇన్ఫర్మేషన్ లర్నింగ్ గ్రూప్స్(ఎఫ్516) పేరుతో ఉన్న ఒక వాట్సాప్ గ్రూప్‌కు నెంబర్ యాడ్ అయ్యింది. అందులో ఇద్దరు సైబర్ దొంగలు మారు పేర్లతో వేర్వేరుగా మాట్లాడారు. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడం ఎలా? ఏ స్టాక్స్ ఎలాంటి లాభాలొస్తాయనే విషయంలో మెళకువలు చెబుతామంటూ యూజర్ ఐడీ ఇచ్చారు. దీంతో బీవోబీక్యాప్స్ క్యూల్‌బి- ఇన్.కామ్ పేరుతో ఉన్న లింక్‌ను పంపించి అందులో ఖాతాను క్రియేట్ చేసుకొని రూ. 2 లక్షలు పెట్టుబడి పెట్టింది. దీంతో కొన్ని లాభాలు వచ్చాయి, అందులో నుంచి వెయ్యి రూపాయలు విత్ డ్రా చేసుకుంది. దీంతో సదరు ఐటీ ఉద్యోగినికి ఇదంతా నమ్మకమైన వ్యవహారమే అనిపించింది. వారం రోజుల తరువాత 'మీకు ట్రూ అల్టా బయో ఎనర్జీ ఐపీఓ ఓపెన్ అయ్యింది, మీరు వెంటనే ఇన్వెస్ట్ చేయండి, అందులో మేం కూడా కొంత ఫండింగ్ చేస్తాం' అంటూ నమ్మించారు. దీంతో రూ. 53.96 లక్షలు, రూ.68 లక్షలు మరోసారి ఇలా రెండు సార్లు ఇన్వెస్ట్ చేసింది. దీంతో స్క్రీన్‌పై రూ. 2 కోట్ల లాభం కన్పించింది. అందులో నుంచి కొంత డబ్బు విత్ డ్రా చేసుకోవడానికి ఆమె ప్రయత్నించింది. తమకు రూ.31 లక్షల కమిషన్ చెల్లించిన తరువాత డబ్బు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తామని సైబర్‌నేరగాళ్లు సూచించారు. అకౌంట్లో ఉన్న డబ్బులో మినహాయించుకొని తమకు రావాల్సింది ఇవ్వాలంటూ బాధితురాలు కోరగా అందుకు వారు నిరాకరించారు.

కాగా అదే సమయంలో జనరల్ అట్లాంటిక్(బీఎఫ్04) అనే స్టాక్ ట్రేడింగ్ గ్రూప్‌లోను బాధితురాలు ఇన్వెస్ట్ చేసింది. రూ. 2 లక్షలు డిపాజిట్ చేయడంతో కొంత లాభం రావడంతో వెంటనే రూ. 34 లక్షలు పెట్టుబడి పెట్టింది. అందులో కొంత డబ్బు విత్ డ్రా చేసుకోగా మరికొంత డబ్బు అందులోనే ఉంది. కాగా రుబికాన్ రిసర్చ్ లిమిటెడ్ ఐపీఓ షేర్స్ ఉన్నాయని వాటిలో పెట్టుబడి పెట్టాలంటూ మరికొంత ఇన్వెస్ట్ చేయిం చారు. ఇక్కడ కూడా తన డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్ని చడంతో సైబర్‌నేరగాళ్లు నిరాకరించారు. ఇలా రెండు ఫ్లాట్ ఫామ్స్‌పైరూ.1.55 కోట్లు పెట్టుబడి పెట్టడంతో రూ.19లక్షలు బాధితురాలు తిరిగి రాబట్టుకోగా రూ. 1.36 కోట్లు సైబర్‌నేరగాళ్లు కాజేశారు. దీనిపై బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# గాడిన పడుతున్న ఐటీ రంగం..

## భారీగా పెరిగిన నియామకాలు

- **భారత ఐటీ రంగంలో మళ్లీ పుంజుకున్న నియామకాలు**
- **గతేడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 27 శాతం వృద్ధి**
- **ఫ్రెషర్ల నియామకాలపై కంపెనీల ప్రత్యేక దృష్టి, 25 శాతం పెరుగుదల**
- **ఉద్యోగుల జీతాల్లోనూ సగటున 5 శాతం పెరుగుదల నమోదు**
- **విశాఖపట్నం వంటి చిన్న నగరాల్లోనూ పెరిగిన ఐటీ అవకాశాలు**
- **ఏఐ, సైబర్ సెక్యూరిటీ నిపుణులకు తీవ్ర కొరత, భారీ డిమాండ్**



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నిన్నమొన్నటి వరకు నిరాశలో ఉన్న భారత ఐటీ రంగానికి కొత్త ఊపు వచ్చింది. ముఖ్యంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఫ్రెషర్లకు ఇది నిజంగా శుభవార్తే. ప్రాజెక్టులు పుంజుకోవడంతో కంపెనీలు మళ్లీ నియామకాల బాట పట్టాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి ఆరు నెలల్లో నియామకాలు ఏకంగా 27 శాతం పెరిగాయని మానవ వనరుల సేవల సంస్థ 'అడెకో ఇండియా' తన నివేదికలో వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి అర్ధభాగంతో పోలిస్తే ఈసారి నియామకాలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్రెషర్ల నియామకాలపై కంపెనీలు దృష్టి సారించడం సానుకూల పరిణామం. ఫ్రెషర్ల నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 25 శాతం పెరిగాయి. అయితే, కంపెనీలు తమ నియామక వ్యూహాన్ని మార్చుకున్నాయి. కేవలం పేరున్న ఇంజనీరింగ్, టెక్నికల్ కళాశాలలకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి అధునాతన నైపుణ్యాలు ఉన్నవారికే అవకాశాలు కల్పిస్తున్నాయి. గతంలో మాదిరిగా ఆఫర్ లెటర్ ఇచ్చి శిక్షణ ఇవ్వడం కాకుండా, అవసరమైన నైపుణ్యాలపై కాలేజీల్లోనే శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయని అడెకో ఇండియా డైరెక్టర్ సంకేత్ చెంగప్ప వివరించారు. నియామకాలతో పాటు ఉద్యోగుల జీతాల్లోనూ పెరుగుదల కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ఐటీ ఉద్యోగుల జీతాలు సగటున 5 శాతం పెరిగాయి. మరోవైపు, ఐటీ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి ప్రత్యేక విభాగాల్లో నిపుణుల కొరత తీవ్రంగా ఉంది.

ఈ రంగాల్లో 45 నుంచి 50 శాతం వరకు నైపుణ్యం ఉన్నవారి కొరత ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి పెద్ద నగరాలకే పరిమితమైన ఐటీ కంపెనీలు ఇప్పుడు విశాఖపట్నం, ఇండోర్, కోయం బత్తూర్ వంటి ద్వితీయ శ్రేణి నగరాలపైనా దృష్టి సారిస్తున్నాయి. ఈ నగరాల్లో నియామకాలు 7 శాతం పెరిగాయి. అయినప్పటికీ, ఇప్పటికీ ప్రధాన నియామకాలు పెద్ద నగరాల్లోనే జరుగుతున్నాయి. సుమారు 50 ఐటీ కంపెనీల ఆర్థిక ఫలితాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లు అడెకో ఇండియా తెలిపింది.

# క్లౌడ్ స్టోరేజ్ సేఫ్టీ ఎంత

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**నేటి డిజిటల్ యుగంలో, ప్రతి ఒక్కరికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, యాప్ డేటా పుష్కలంగా ఉంటాయి. అయితే, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో పరిమిత స్టోరేజ్ కారణంగా.. ప్రతిదీ ఒకే చోట నిల్వ చేయడం అసాధ్యం. క్లౌడ్ స్టోరేజ్ ఆధునిక, సురక్షితమైన పరిష్కారంగా ఉద్భవించింది. క్లౌడ్ స్టోరేజ్ అంటే మీ డిజిటల్ ఫైల్‌లను ఇంటర్నెట్ ద్వారా రిమోట్ సర్వర్‌లో నిల్వ చేయడం. దీని అర్థం మీ ఫోటోలు, వీడియోలు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో కాకుండా కంపెనీ డేటా సెంటర్‌లో నిల్వ చేయడం. ఈ డేటా సెంటర్ వేలకొద్దీ శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్‌లతో రూపొందించడం జరిగింది. ఇవి మీ డేటాను సురక్షితంగా ఉంచుతూ 24 గంటలూ పనిచేస్తాయి.మీరు గూగల్ డ్రైవ్, ఐక్లౌడ్, డ్రాప్ బాక్స్ వంటి క్లౌడ్ సేవను ఉపయోగించినప్పుడు, మీ ఫైల్ ఇంటర్నెట్ ద్వారా ఆ కంపెనీ సర్వర్‌లకు వెళుతుంది. అక్కడ, ఫైల్ చిన్న డేటా బ్లాక్‌లుగా విభజించబడి బహుళ సర్వర్‌లలో నిల్వ చేయడం జరుగుతుంది. ఒక సర్వర్ సాంకేతిక వైఫల్యాన్ని ఎదుర్కొంటే, మీ డేటాను మరొక సర్వర్ నుండి సులభంగా తిరిగి పొందగలిగేలా ఇది పని చేస్తుంది. దీనిని డేటా రిడెండెన్సీ అంటారు. తరువాత, మీరు అదే ఫైల్‌ను మళ్ళీ తెరిచినప్పుడు, సిస్టమ్ ఈ డేటా బ్లాక్‌లన్నింటినీ కలిపి మీకు పూర్తి ఫైల్‌ను చూపుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు కొన్ని సెకన్లు పడుతుంది. మీ ఫైల్ అక్కడే ఉన్నట్లు, క్లౌడ్‌లో సురక్షితంగా ఉన్నట్లు మీకు అనిపిస్తుంది.క్లౌడ్ కంపెనీలు తమ సర్వర్లలో నిల్వ చేసిన డేటాను ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ఉపయోగించి రక్షిస్తాయి. దీని అర్థం మీ ఫైల్‌లు కోడెడ్ రూపంలో నిల్వ చేయడం జరుగుతుంది. వీటిని తెలియని వారు చదవలేరు. యాక్సెస్ చేయలేరు. లాగిన్ ఆధారాలు, యాక్సెస్ అనుమతులు ఉన్న వినియోగదారులు మాత్రమే ఫైల్‌లను తెరవగలరు. అదనంగా, కంపెనీలు బహుళ-పొర భద్రత, ఫైర్‌వాల్‌లు, సాధారణ బ్యాకప్ వ్యవస్థలను ఉపయోగించి డేటా హ్యాకింగ్ లేదా నష్టం నుండి రక్షించినట్లు నిర్ధారించుకుంటాయి. వేగవంతమైన, నమ్మదగిన సేవలను అందించడానికి క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో తమ డేటా సెంటర్లను నిర్మించారు. ఉదాహరణకు, గూగుల్ అమెరికా, సింగపూర్, ఐర్లాండ్, భారతదేశం వంటి దేశాలలో డేటా సెంటర్లను కలిగి ఉంది. అదేవిధంగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా వారి స్వంత విస్తారమైన సర్వర్ నెట్‌వర్క్‌లను కలిగి ఉన్నాయి. ఇవి 24 గంటలూ డేటాను నిల్వ చేసి నిర్వహిస్తాయి.క్లౌడ్ స్టోరేజ్ అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు మీ పరికరంలో డేటా స్టోరేజ్ ఖాళీ చేయవలసిన అవసరం లేదు. మీరు మీ ఫైల్‌లను ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయవచ్చు. మీరు మీ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా మీ ల్యాప్‌టాప్ క్రాష్ అయినా, మీ డేటా ఇంటర్నెట్‌లో సురక్షితంగా ఉంటుంది.

# 5 వేల ఎకరాల్లో వక్క సాగు




**అనంతపురం,తెలంగాణ దిశ :**అనంతపురం రైతులు వక్క సాగుతో ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారు. ఒక్కసారి నాటితే వందేళ్ల పాటు దిగుబడినిచ్చే ఈ పంటతో ఎకరాకు రూ.4 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లో 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తున్నారు. చల్లని వాతావరణ ఈ పంట సాగుకు అనుకూలం అంటున్నారు రైతులు.వ్యవసాయం అంటే ప్రకృతితో జూదం ఆడటం లాంటిదే. వాతావరణం మొదలు వాడే విత్తనాలు, వేసే మందులు ఇలా ప్రతిది పంట దిగుబడి మీద ప్రభావం చూపుతాయి. ఒకవేళ అన్ని కలిసి వస్తే.. మార్కెట్‌లో ధర ఉండదు. అయితే ఈ సమస్య ఎక్కువగా సంప్రదాయ పంటల సాగు విషయంలోనే ఎదురవుతుంది. అలా కాకుండా కాస్త భిన్నంగా ఆలోచించి... ఇతర పంటల సాగు మీద రైతులు దృష్టి సారిస్తే.. పెట్టుబడి ఖర్చులు కలిసి రావడం మాత్రమేకాకఏళ్ల తరబడి ఆదాయం పొందేందుకు కూడా అవకాశం ఉంటుంది. అనంతపురం రైతులు ఇదే మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఒక్కసారి సాగు చేస్తే.. వందేళ్ల పాటు దిగుబడి ఇచ్చే పంటల సాగును ఎంచుకున్నారు...ఉమ్మడి అనంతపురం జిల్లా రైతుల జీవితాల్లో వక్క సాగు వెలుగులు నింపు తుంది. జిల్లా వ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు పలువురు రైతులు. మరీ ముఖ్యంగా జిల్లాలోని అగళి, అమరాపురం, కుందుర్పి, మడకశిరి, గుడిబండ, కళ్యాణదుర్గం, శెట్టూరు వంటి మండలాల్లో.. దాదాపు 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో వక్క సాగుకు అనుకూలమైన వాతావరణం ఉండటమే కాక.. ఈ రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంట సాగు చేస్తూ.., తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జిస్తూ.. ఆర్థికంగా ఎదుగుతున్నారు.నీటి వసతి పుష్కలంగా ఉన్న ఏ నేలలో అయినా వక్కనుపండించవచ్చు. ఒక్కసారి ఈ పంటను నాటితే వందేళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఎకరాకు400-500 మొక్కలు నాటుకో వచ్చు. రెండేళ్ల వయసున్న మొక్కలను నాటితే కేవలం నాలుగు సంవత్సరాల్లోనే పంట చేతికి వస్తుంది. ఆగస్టు నుంచి జనవరి వరకు మొత్తం 5విడతల్లో పంట కోస్తారు.చల్లటి వాతావరణం వక్క దిగుబడిని పెంచుతుంది అంటున్నారు రైతులు. అందుకే వారు వక్క పంట చుట్టూ..అవిస, బూరమొక్కలను నాటుతున్నారు. దీని వల్ల వాతావర ణం చల్లగా ఉంటుంది. ఇక పంట సాగులో.. పశువుల పేడ, సేంద్రి య ఎరువులువాడితే అదిక దిగుబడివచ్చి.. మంచి లాభాలు వస్తాయంటున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని అగళి, అమరాపురం మండలాల్లో.. 60 నుంచి 100 ఏళ్ల వయసున్న తోటల్లో ఇప్పటికి కూడా దిగుబడి తగ్గలేదని రైతులు చెప్పుకొచ్చారు.వక్క సాగు విషయానికి వస్తే.. ఈ మొక్కలు నాటడానికి ఎకరాకు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. ఇకఆదాయం విషయానికివస్తే.. బయటక బహిరం గ మార్కెట్‌లో క్వింటాల్ వక్క ధర రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు పలుకుతోంది.

ఎకరాకు ఎంత లేదన్నా.. 6-8 క్వింటాళ్ల దిగుబడి వస్తే రూ.4 లక్షలవరకు ఆదాయం వస్తుంది. వక్కతో పాటు మిరియాలు, తమలపాకులు అంతర పంటలుగా సాగు చేస్తే అదనపు ఆదాయం పొందేందుకు అవకాశం ఉంది అంటున్నారు ఈ పంటను సాగు చేస్తున్న రైతులు. వక్కను ప్రాసెస్ చేసిన తర్వాత మిగిలిపోయే గుజ్జును కిలో రూ.150 చొప్పున అమ్ముతున్నారు. వక్క మట్టలతో ప్లేట్లు తయారు చేయడం వల్ల స్థానికులకు ఉపాధి లభిస్తోంది. కనుక రైతులు ఇలాంటి ప్రత్యామ్నయం పంటల సాగు మీద దృష్టి సారించాలంటున్నారు వ్యవసాయ శాఖ అధికారులు.

# అడ్డూఅదుపులేని బంగారం ధరలు

## తులం ధర మరో మూడువేలు పెరుగుదల



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండిధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. ఆమొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1, 21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నా రు. ఈటీఎఫ్ (ఎక్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్.

# రెండు లక్షల మందికి ఉద్యోగాలు

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కూడా జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఒక గిగావాట్ డేటా సెంటర్ ను విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఐదేళ్లలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. అయితే గూగుల్ కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రాంతాలను ఎంపిక చేసింది. ముడసర్లోవ, తర్లువాడ, రాంబిల్లి మండలంలోని భూములను గూగుల్ కోసం కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ ప్రతినిధులు ఆ ఆయా ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.విశాఖపట్నంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఐదేళ్లలో సుమారుగా లక్షా 33 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఢిల్లీలో ఇటీవల ఏపీ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు గూగుల్ సంస్థ విశాఖలో వేయి మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసంవిశాఖలోస్థల పరిశీలన జరుగు తోంది.గూగుల్ సంస్థ ప్రతినిధులువిశాఖలో పర్యటిస్తున్నారు. అనువైన ప్రాంతం కోసం అన్వేషిస్తున్నారు. గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం తర్లువాడ, ముడసర్లోవ ప్రాంతాలతో పాటుగా అనకాపల్లిలో జిల్లాలోని రాంబిల్లి మండలంలోని భూములను కూడా కేటాయించనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ కన్సల్టెంట్లు.. ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. గూగుల్‌కు కేటాయించిన భూములలో సర్వే చేపట్టి అనంతరం హద్దులను నిర్దేశించనున్నారు. గూగుల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములలో తొలుత తర్లువాడ వద్ద పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ముడసర్లోవ వద్ద గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం కేటాయించే భూములు.. సింహాచలం ఆలయానికి చెందినవి. దీంతో దేవస్థానంతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే రాంబిల్లిలోని భూములు నౌకాదళం కేంద్రానికి సమీపంలో ఉన్నాయి. దీంతో నౌకాదళం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న మీదట.. తర్లువాడ వద్ద భూములు సిద్ధంగా ఉండటంతో అక్కడే తొలుత పనులు ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీస్ భద్రతను కూడా పెంచారు.త్వరలోనే సర్వే చేపట్టనున్నారు. ఆ తర్వాత ఫెన్సింగ్ నాటే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న గూగుల్ సంస్థ.. ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. గూగుల్ పెట్టుబడుల ద్వారా విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని ప్రభుత్వం చెప్తోంది. మరోవైపు అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావటం విశేషం. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుద్వారా ఏపీ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి 2028-32 మధ్య కాలంలో ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని అంచనా.అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,88,220 ఉద్యోగాలు వస్తాయని చెప్తున్నారు. మరోవైపు డేటా సెంటర్ వలన ఎక్కువగా ఉద్యోగాలు రావని వైసీపీతో పాటు మరికొందరి వాదన. కేవలం డేటా స్టోరేజీ కోసం మాత్రమే ఉపయోగిస్తారని.. దీనితో లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావటం కష్టమంటున్నారు. అయితే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ పె ట్టుబడులతో మరిన్ని కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంటుందని.. ప్రభుత్వం చెప్తోంది.


# రాంపూర్ గ్రామ ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు..





**హుజురాబాద్,తెలంగాణ దిశ :**కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన డా.గోసి కొండ శ్రీరాములు అంత ర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. వారణాసిలోని ప్రతిష్టాత్మక బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బీహెచ్‌యూ) సోషియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డా. శ్రీరాములు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయంలో జరిగిన స్వదేశీ నిర్వహణ మరియు సంస్థాగత అధ్యయనాల అంతర్జాతీయ అకాడమీ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రపంచ సదస్సులో భారతదేశం నుండి పాల్గొన్న ఏకైక పరిశోధకులు డాక్టర్ శ్రీరాములు గోసికొండ కావడం విశేషం. కెనడా, బ్రెజిల్, యునైటెడ్ కింగ్‌డమ్,ఫిన్లాండ్, న్యూజిలాండ్ వంటి వివిధ దేశాల నుండి హాజరైన దాదాపు 60 మంది ప్రతినిధుల సమక్షంలో ఆయన భారతీయ పరిశోధనను సమర్పించారు.

డా. శ్రీరాములు "భారతదేశంలో రహస్యంగా జరిగే ఆధిపత్యాన్ని సినిమాగా ప్రదర్శించడం, గిరిజనుల ఉనికి, రాష్ట్రాధికారం, మరియు సాంస్కృతిక సంఘర్షణ మీద ఒక అన్వేషణ" అనే పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఈ లోతైన అధ్యయనం ప్రముఖ చిత్రం 'కాంతారా'పై సామాజిక శాస్త్ర దృక్పథాన్ని స్పృశిస్తూ, గిరిజన గుర్తింపు, ప్రభుత్వ అధికారం మరియు సాంస్కృతిక రాజకీయాల సమ్మేళనాన్ని విశ్లేషిస్తుంది. ఆయన అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం మన కరీంనగర్ జిల్లాకు గర్వకారణం. స్వదేశీ సంస్థాగత అధ్యయనాలపై జరుగుతున్న ప్రపంచ చర్చలో డా. శ్రీరాములు చేసిన కృషి భారత్‌కు, ప్రత్యేకించి కరీంనగర్ ప్రాంతానికి మరియు బీహెచ్‌యూకు మరింత గౌరవాన్ని తెచ్చిపెట్టింది.

# థైరాయిడ్.. జీవక్రియల రారాజు





మనిషి శరీరంలో హార్మోన్లను సమతుల్యం చేయడంలో కీలకపాత్ర పోషించేదే థైరాయిడ్ గ్రంథి. ఇది సక్రమంగా పనిచేయకపోతే హార్మోన్లన్నీ అసమతుల్యంగా మారిపోతాయి. దీంతో శరీర భాగాలు సక్రమంగా పనిచేయవు. దీనివల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందువల్ల థైరాయిడ్%ౌా% పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రస్తుతం అధిక రక్తపోటు (బీపీ), డయాబెటిస్ వ్యాధుల్లానే థైరాయిడ్ సమస్య కూడా సాధారణంగా మారిపోయింది. ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు లేవు. ఒక్కసారి థైరాయిడ్ సమస్య తలెత్తిందంటే జీవిత కాలం మందులు వాడాల్సిందే. వివిధ అనారోగ్యాలకు దారితీసే థైరాయిడ్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి ఏటా మే 25న 'ప్రపంచ థైరాయిడ్ దినం'గా పాటిస్తున్నారు. దీన్ని పురస్కరించుకుని థైరాయిడ్ సమస్యలు ఎన్ని రకాలు, అవి రావడానికి కారణాలు, వాటి లక్షణాలు, థైరాయిడ్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాల గురించి తప్పకుండా తెలుసుకోవాలి.

%థైరాయిడ్ గ్రంథి మనిషి శరీర జీవక్రియల్లో కీలకపాత్ర పోషిస్తుంది. మెడ భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే ఈ గ్రంథి థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇవి మానవ జీవక్రియల్లో%ౌా% అంటే, మనిషి పుట్టిన దగ్గరనుంచి మెదడు అభివృద్ధి, ఎత్తు పెరుగుదల, బాలికల్లో రజస్వల కావడానికి, స్త్రీలలో నెలసరి, గర్భం దాల్చడం వంటి వాటిలో కీలకపాత్ర పోషిస్తాయి. అయితే, థైరాయిడ్ సమస్యలు పురుషులతో పోలిస్తే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తాయి. అందువల్లే మహిళలు గర్భధారణకు ముందు తప్పనిసరిగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. లేకపోతే తల్లికి థైరాయిడ్ సమస్య ఉంటే పుట్టబోయే బిడ్డలో మెదడు వృద్ధి చెందకపోవచ్చు. సాధారణంగా గర్భం దాల్చిన 11-12 వారాల తర్వాతనే కడుపులో ఉన్న శిశువులో థైరాయిడ్ గ్రంథి ఏర్పడుతుంది. అంటే అప్పటివరకు పిండం అభివృద్ధి తల్లి థైరాయిడ్ గ్రంథిపైనే ఆధారపడి ఉంటుంది. గర్భధారణ సమయంలో తల్లి తీవ్రమైన థైరాయిడ్ సమస్యతో బాధపడుతూ ఉంటే దాని ప్రభావం కడుపులో శిశువు మెదడుపై పడుతుంది. వైద్యులను సంప్రదించాలి థైరాయిడ్ ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు వెంటనే ఎండోక్రైనాలజిస్ట్‌ను సంప్రదించాలి. వాళ్లు సూచించిన ప్రకారం థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. ఎందుకంటే గర్భం దాల్చిన థైరాయిడ్ బాధిత గర్భిణులకు థైరాయిడ్ డోస్ వారి ఆరోగ్యస్థితి ఆధారంగా మార్చాల్సి ఉంటుంది. అంతేకాకుండా వారిని వైద్యులు సాధారణ గర్భిణుల కంటే జాగ్రత్తగా పర్యవేక్షించాల్సి ఉంటుంది.

థైరాయిడ్ లోపంతో అనారోగ్య సమస్యలు: ఎదుగుదల లోపిస్తుంది. బాలికలు రజస్వల కాకపోవడం. పిల్లలు ఎత్తు పెరగకపోవడం. గర్భధారణలో అవరోధాలు.

థైరాయిడ్‌లో రకాలు: ప్రధానంగా థైరాయిడ్‌లో మూడు రకాల రుగ్మతలు ఉంటాయి. 1. హైపో థైరాయిడ్, 2. హైపర్ థైరాయిడ్, 3. థైరాయిడ్ క్యాన్సర్. థైరాయిడ్ సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే రుగ్మతను నియంత్రణలో ఉంచవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఎలాంటి పథ్యం అవసరం ఉండదు. ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అన్నిరకాల ఆహార పదార్థాలు తీసుకోవచ్చు.

1. హైపో థైరాయిడ్: థైరాయిడ్ గ్రంథి నుంచి వెలువడే హార్మోన్ల స్థాయిలు రక్తంలో సాధారణం కంటే తక్కువగా ఉండే పరిస్థితి హైపో థైరాయిడ్ లేదా లో థైరాయిడ్. ఈ సమస్యను రక్త పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు.

లక్షణాలు: బరువు పెరగడం. నీరసంగా, డల్‌గా ఉండటం. వెంట్రుకలు రాలిపోవడం. మహిళల్లో నెలసరి సక్రమంగా రాకపోవడం. గర్భధారణ సమస్యలు. మెడ దగ్గర వాపు. పిల్లల్లో హైపో థైరాయిడ్ లక్షణాలుఎదుగుదల లేకపోవడం. మెదడులో పరిపక్వత రాకపోవడం. బాలికల్లో రజస్వల సమస్య.

2. హైపర్ థైరాయిడ్: రక్తంలో ఉండాల్సిన మోతాదు కంటే ఎక్కువ స్థాయిలో థైరాయిడ్ హార్మోన్లు ఉండటమే హైపర్ థైరాయిడ్. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే శరీరంలో జీవక్రియలు దెబ్బతిని తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

లక్షణాలు: బరువు పెరిగిపోవడం. ఊబకాయం రావడం.గుండెలో దడ. గుండె వేగంగా కొట్టుకోవడం. ఎక్కువగా ఆకలి వేయడం. కాళ్లు చేతులు వణకడం. వెంట్రుకలు రాలిపోవడం. స్త్రీలలో నెలసరి సమస్యలు. గర్భధారణ సమస్యలు. అలసట. నీళ్ల విరేచనాలు. సరిగ్గా నిద్ర పట్టదు.

ప్రధాన కారణాలు: ఆటో ఇమ్యూనిటీ అనేది సర్వసాధారణ కారణంగా చెప్పవచ్చు. అంటే మన శరీరం మన కణజాలానికి వ్యతిరేకంగా యాంటిబాడీస్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు దెబ్బతింటుంది. దానినుంచి విడుదలయ్యే హార్మోన్లలో వ్యత్యాసాలు ఏర్పడతాయి. వీటివల్ల హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలుంటాయి. అయితే ఈ ఆటో ఇమ్యూనిటీ సమస్య వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం ఉంటుంది. అదికాకుండా ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా థైరాయిడ్ వచ్చే అవకాశాలు ఉంటాయి. శరీరంలో అయోడిన్ స్థాయిలు తగ్గితే కూడా థైరాయిడ్ సమస్య ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలకు వయసుతో సంబంధం లేదు. ఏ వయసు వారికైనా రావచ్చు. కడుపులో ఉన్నప్పుడు శిశువుకు థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పరిపక్వత చెందకపోతే ఆ శిశువుకు పుట్టుకతోనే థైరాయిడ్ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. నవజాత శిశువుల్లో థైరాయిడ్ లక్షణాలు కనిపించవు. కాబట్టి, పుట్టిన వెంటనే శిశువుకు కచ్చితంగా థైరాయిడ్ పరీక్షలు కూడా చేస్తారు.

నిర్ధారణ పద్ధతులు: థైరాయిడ్ సమస్యను రక్తపరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. సాధారణంగా థైరాయిడ్ హార్మోన్లను టీ3, టీ4, టీఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్)గా పిలుస్తారు. థైరాయిడ్ టెస్టులు చేసినప్పుడు టీ3, టీ4, టీఎస్‌హెచ్ విలువల ఆధారంగానే రోగికి ఏరకమైన థైరాయిడ్ ఉందో నిర్ధారిస్తారు. టీ3, టీ4 తక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ ఎక్కువగా ఉంటే వారికి లో థైరాయిడ్ లేదా హైపో థైరాయిడ్ ఉన్నట్టుగా నిర్ధారిస్తారు. అదే హైపర్ థైరాయిడ్ రోగుల్లో అయితే టీ3, టీ4 ఎక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ తక్కువగా ఉంటుంది. థైరాయిడ్ గ్రంథిలో వాపు ఉంటే అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా నిర్ధారిస్తారు.

చికిత్సా విధానం: థైరాయిడ్ స్థాయిలు, వాటికి సంబంధించిన యాంటిబాడీస్ ఆధారంగా చికిత్స చేయాల్సి ఉంటుంది. సాధారణంగా థైరాయిడ్ లక్షణాలు ఉండి, టీఎస్‌హెచ్ స్థాయిలు ఎక్కువగా ఉంటే వెంటనే చికిత్స మొదలుపెట్టాలి. ఒక్కసారి థైరాయిడ్ చికిత్స ప్రారంభిస్తే ఇక జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది. హైపో థైరాయిడ్, హైపర్ థైరాయిడ్ రోగులకు చికిత్సా విధానం వేర్వేరుగా ఉంటుంది. లో థైరాయిడ్ రోగులకు 'థైరాక్సిన్' అనే థైరాయిడ్ హార్మోన్ మాత్రలు ఇస్తారు. రోగి రక్తంలోని థైరాయిడ్ విలువల ఆధారంగా మాత్రల డోసు సూచిస్తారు. ఇక హైపర్ థైరాయిడ్ రోగులకు మూడు రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి థైరాయిడ్ మాత్రలు ఇవ్వడం. రెండోది 'రేడియో అయోడిన్ అబ్లేషన్' ఇస్తారు. ఇది చుక్కల మందు రూపంలో ఉంటుంది. ఈ మందు వేయడం వల్ల అధిక పరిమాణంలో ఉన్న థైరాయిడ్ హార్మోన్లు సాధారణ స్థాయికి వస్తాయి. థైరాయిడ్ గ్రంథిలో వాపు వచ్చి పరిమాణం పెరిగినప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అయితే గ్రంథి పరిమాణం పెద్దగా ఉన్న ప్రతి ఒక్కరికీ సర్జరీ అవసరం ఉండదు. కొంతమందికి మాత్రమే కొన్ని సందర్భాలలో శస్త్రచికిత్స అవసరమవుతుంది.




## సప్లిమెంట్లు.. సపరేటు!

ఈ మధ్యకాలంలో చాలామంది 'సప్లిమెంట్లు' తీసుకుంటున్నారు. ఆహారంతో శరీరానికి తగినన్ని పోషకాలు అందక.. మాత్రలను ఆశ్రయిస్తున్నారు. అయితే, మహిళల వయసును బట్టి.. పోషకాల అవసరాలు వేరు వేరుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. టీనేజర్లతో పోలిస్తే.. మెనోపాజ్‌కు చేరిన మహిళల శరీర తత్వం వేరుగా ఉంటుందని అంటున్నారు. కాబట్టి, సప్లిమెంట్లు కూడా సపరేటుగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. టీనేజీ అమ్మాయిలకు ఐరన్, కాల్షియం ఎక్కువ అవసరం. నెలసరి సమయంలో వీరు రక్తం ఎక్కువగా కోల్పోతారు. కాబట్టి, ఐరన్.. రక్తహీనతను తగ్గిస్తుంది. అదే సమయంలో కాల్షియం.. ఎముకల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

పెళ్లయిన మహిళలకు ఫోలిక్ యాసిడ్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డి చాలా అవసరం. ముఖ్యంగా.. గర్భధారణ కోసం న్యూరల్ ట్యూబ్ లోపాల నివారణకు ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా తీసుకోవాలి. ఇక హార్మోన్ల సమతుల్యతకు ఒమేగా-3 సహాయపడుతుంది. కాల్షియం శోషణకు విటమిన్ డి.. సహకరిస్తుంది. రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది. గర్భధారణ సమయంలో ఐరన్, డీహెచ్‌ఏ,

ఫోలిక్ యాసిడ్‌తోపాటు అయోడిన్‌తో కూడిన ప్రీనేటల్ మల్టీవిటమిన్లను తీసుకోవడం మంచిది. ఇవి గర్భస్థ శిశువులో మెదడు పెరుగుదలకు తోడ్పడతాయి. ప్రసవ సమస్యలను నివారించడంలో సాయపడతా యి.పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు రావడం, అలసట పెరగడం వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటి సమయంలో విటమిన్ బి, డి, కాల్షియం, మెగ్నీషియం చాలా అవసరం.ఇక వృద్ధులు విటమిన్ బి12, డి3తోపాటు కాల్షియం సప్లిమెంట్లు తీసుకోవాలి. ఇవి బోలు ఎముకల వ్యాధిని ఎదుర్కోవడంలో సాయపడతాయి. నాడీవ్యవస్థ ఆరోగ్యానికి హామీ ఇస్తాయి.



## ఈ నట్స్‌ను ఎప్పుడైనా చూశారా..?

### అనేక అద్భుతాలు చేస్తాయి.. విడిచిపెట్టకుండా తినండి..!

నట్స్.. ఈ పేరు చెప్పగానే మనకు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్ గుర్తుకు వస్తాయి. కానీ మనకు తెలియని ఇంకా ఎన్నో రకాల నట్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మెకడేమియా నట్స్ కూడా ఒకటి. ఇవి వెన్న రుచిని కలిగి ఉంటాయి. క్రీమ్ లాగా అనిపిస్తాయి. ఎంతో రుచిగా ఉండడమే కాదు అనేక పోషకాలను కూడా అందిస్తాయి. మెకడేమియా నట్స్‌లో క్యాలరీలు, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మెకడేమియా నట్స్‌లో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఈ కొవ్వులు మన శరరీంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

ఆర్థరైటిస్ ఉన్నవారికి..: మెకడేమియా నట్స్‌లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నట్స్ మేలు చేస్తాయి. మెకడేమియా నట్స్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్లేవనాయిడ్స్, టోకోట్రియనోల్స్ జాబితాకు చెందుతాయి.


అలాగే ఈ నట్స్‌లో విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటుంది. ఇవన్నీ శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల క్యాన్సర్, డయాబెటిస్, నాడీ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

మెదడు పనితీరుకు..: మెకడేమియా నట్స్‌లో ఒమెగా 7 తోపాటు ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. చిన్నారులు అయితే చురుగ్గా పనిచేస్తారు. మెదడు యాక్టివ్‌గా మారి చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలు ఉన్నవారు ఈ నట్స్‌ను తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ నట్స్‌ను తినడం వల్ల మూడ్ మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

బరువు తగ్గేందుకు..: అధిక బరువు ఉన్నవారికి ఈ నట్స్‌ను వరం అనే చెప్పవచ్చు. ఈ నట్స్‌లో క్యాలరీలు, కొవ్వులు అధికంగా ఉన్నప్పటికీ ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు తగ్గేలా చేస్తాయి. రోజూ గుప్పెడు మెకడేమియా నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుందని, అధిక బరువు తగ్గుతారని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో తేలింది. ఈ నట్స్ వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గి నియంత్రణలో ఉంటుంది. మెకడేమియా నట్స్‌ను తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మెకడేమియా నట్స్ వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ప్రకృతి మనకు అందించిన వరం.. నేరేడు చెట్టు..

### దీని ఆకులతో ఏయే లాభాలు కలుగుతాయంటే..?



ఈ సీజన్‌లో మనకు అధికంగా లభించే పండ్లలో నేరేడు పండ్లు కూడా ఒకటి. గ్రామీణ ప్రాంతాల్లో మనకు ఇవి విరివిగా లభిస్తాయి. చాలా మంది ఇళ్లలో చెట్లు ఉంటాయి కనుక డబ్బు పెట్టకుండానే ఈ పండ్లను తినవచ్చు. నగరాలు, పట్టణాల్లో ఉండేవారు తమకు అందుబాటులో ఉన్న వర్తకుల వద్ద ఈ పండ్లను కొని తినాల్సి ఉంటుంది. అయితే ఈ పండ్లు అందించే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. ఇక నేరేడు పండ్లు మాత్రమే కాదు ఈ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో పనిచేస్తాయి. ముఖ్యంగా ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నేరేడు ఆకులతో అనేక రకాల అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

షుగర్ నియంత్రణకు..: డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు ఆకులు ఒక వరంగానే చెప్పవచ్చు. నేరేడు ఆకుల్లో జాంబోలైన్, జాంబోసైన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదల అయ్యేలా చేస్తాయి. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. నేరేడు ఆకులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు ఆకుల నుంచి రసం తీసి పావు టీస్పూన్ మోతాదులో భోజనానికి ముందు సేవించవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు భోజనానికి 30 నిమిషాల ముందు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఇలా చేస్తుంటే డయాబెటిస్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

జీర్ణ సమస్యలకు..: నేరేడు ఆకుల్లో ఉండే సమ్మేళనాలు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాల నుంచి బయట పడవచ్చు. పేగుల్లో మలం సరిగ్గా కదులుతుంది. మలబద్దకం సైతం తగ్గుతుంది. నేరేడు ఆకుల నీళ్లను తాగడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లతోపాటు బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. నేరేడు ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోరును ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు ఆకులను నేరుగా నమిలి తింటుండాలి. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

ఆర్థరైటిస్ నొప్పులకు..: నేరేడు ఆకుల్లో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతున్నా లేదా ఈ ఆకుల పేస్ట్‌ను వేసి కట్టు కడుతున్నా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వాపులు కూడా తగ్గుతాయి.

అలాగే నేరేడు ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. నేరేడు ఆకుల నీళ్లను రోజూ తాగడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. ఇలా నేరేడు పండ్లు మాత్రమే కాదు, నేరేడు చెట్టు ఆకులు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి.



# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

## ఇప్పుడే కొందామా.. ఇంకా ఆగుదామా..?

న్యూఢిల్లీ, : బంగారం, వెండి ధరలు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. దేశీయ స్పాట్ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) గోల్డ్ రేటు గత వారం మునుపెన్నడూ లేనివిధంగా 10 గ్రాములు రూ.1,34,800 పలికిన విషయం తెలిసిందే.

అలాగే కిలో వెండి విలువ కూడా ఆల్‌టైమ్ హైని తాకుతూ 1,85,000గా నమోదైన సంగతీ విదితమే. ఈ క్రమంలో ధరలు కొంతమేర తగ్గినా.. తిరిగి పుంజుకుంటున్నాయి. ముఖ్యంగా ఫ్యూచర్స్ మార్కెట్లలో విజృంభిస్తున్న సంకేతాలనే ఇస్తున్నాయి.

ఇదీ సంగతి..: మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)పై డిసెంబర్ డెలివరీకిగాను సోమవారం గోల్డ్ ఫ్యూచర్స్ రూ.3,580 లేదా 2.82 శాతం పెరిగి తులం రూ.1,30,588 పలికింది. ఐదు రోజుల ర్యాలీకి బ్రేక్ వేస్తూ శుక్రవారం రూ.1,27,008కి దిగజారినది తెలిసిందే. అయితే అంతకుముందు రూ.1,32,294 స్థాయిని తాకి ఆల్‌టైమ్ హై రికార్డు నమోదైంది. మళ్లీ ఒక్కరోజు వ్యవధిలో రూ.3,580 పెరిగి మార్కెట్‌లో గోల్డ్ రష్‌కు అద్దం పట్టింది. ఇక డిసెంబర్‌కుగాను సిల్వర్ ఫ్యూచర్స్ రూ.1,571 లేదా 1 శాతం పుంజుకొని కిలో రూ.1,58,175గా నమోదైంది. రికార్డు హై నుంచి ఇది దాదాపు 6 శాతం తక్కువ. అయినప్పటికీ పరిశ్రమల నుంచి డిమాండ్, సరఫరాలో అడ్డంకుల వల్ల ధరలు తిరిగి పరుగులు పెడుతున్నాయి. నిజానికి స్పాట్ మార్కెట్ కంటే ఫ్యూచర్స్ మార్కెట్‌లో గోల్డ్, సిల్వర్ ధరలు తక్కువగా ఉంటాయి. అయితే ఫ్యూచర్స్ మార్కెట్ ఆధారంగా స్పాట్ మార్కెట్‌లో ధరలు పెరిగేందుకున్న అవకాశాలను ఒకింత అంచనా వేయవచ్చని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

తగ్గుతుందని ఆగవచ్చా?: అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. రాబోయే ద్రవ్యసమీక్షల్లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించబోతున్నదన్న సంకేతాలు.. బాండ్ మార్కెట్లను షేక్ చేస్తున్నాయి. దీంతో మదుపరులకు తమ పెట్టుబడుల రక్షణార్థం కనిపిస్తున్న ఏకైక మార్గం బంగారమే అవుతున్నదని ఆర్థిక, మార్కెట్ నిపుణులు ప్రస్తుత సరళిని విశ్లేషిస్తున్నారు. అందుకే బంగారం ధరలు రికార్డు స్థాయిలో పలుకుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రపంచ స్థాయిలో డిసెంబర్ డెలివరీకిగాను ప్రధాన ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ మార్కెట్ కొమెక్స్‌లోనూ గోల్డ్ 62.46 డాలర్లు లేదా 1.48 శాతం ఎగబాకి ఔన్స్ 4,275.76 డాలర్లు పలికింది. సిల్వర్ 1.5 శాతం ఎగసి ఔన్స్ 50.85 డాలర్లు పుంజుకున్నది. ఈ నేపథ్యంలో సాధారణ కొనుగోలుదారులు.. పెండ్లిళ్లు, ఇతర శుభకార్యాల కోసమైతే అవసరాన్నిబట్టి బంగారాన్ని కొనుగోలు చేసుకోవచ్చని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ సలహా. ఇక మదుపరులు.. ఇప్పుడున్న అధిక ధరల్లో పెద్ద ఎత్తున గోల్డ్‌పై ఇన్వెస్ట్ చేయడం అంత తెలివైన నిర్ణయం కాదని అంటున్నారు. కొద్ది మొత్తాల్లో పెట్టుబడులకు దిగడమే ఉత్తమం అని చెప్తున్నారు.

వెండికి ఎందుకింత డిమాండ్?: ఏడాది క్రితం కిలో రూ.90,000 పలికిన వెండి ధర.. ఇప్పుడు రెట్టింపైంది. ఒకానొక దశలో రూ.2 లక్షలను తాకుతుందన్న అంచనాలూ వినిపించాయి. ఇటీవలికాలంలోనైతే రోజూ రూ.5వేల నుంచి రూ.8వేలు పెరిగిన సందర్భాలుండటం.. మార్కెట్‌లో వెండి గిరాకీకి అద్దం పడుతున్నది. దీనికి పరిశ్రమల నుంచి ఉన్న డిమాండే ప్రధాన కారణమని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి. ఎలక్ట్రికల్స్-ఎలక్ట్రానిక్స్, ఆటో-ఎలక్ట్రిక్ వెహికిల్స్, సోలార్ ఎనర్జీ, సెమీకండక్టర్, మెడిసిన్, బ్రేజింగ్ అల్లాయిస్-సోల్డర్స్ తదితర పరిశ్రమల నుంచి వెండికి డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. ఇక బంగారం ధర కొండెక్కడంతో చాలామంది సిల్వర్ జ్యుయెల్లరీపట్ల ఆసక్తి కనబరుస్తున్నారు. వెండి నగల తయారీ బాగా పెరిగింది. అలాగే ఇన్వెస్టర్లు, ముఖ్యంగా బ్యాంకులు పసిడి నిల్వలతోపాటు వెండి నిల్వలనూ పెంచుకుంటున్నాయి. ఈ కారణాల చేతనే వెండి ఆదరణ ఎక్కువైందని బులియన్, నగల వర్తకులు పేర్కొంటున్నారు.

# దోమలు పరార్!



దోమల బెడద పెరగనున్నది. వాటితో వ్యాధుల ముప్పు కూడా రాబోతున్నది. ఈ క్రమంలో బాల్కనీ, టెర్రస్‌పై కొన్నిరకాల మొక్కలను పెంచుకుంటే.. దోమలతో ఇబ్బంది తప్పుతుంది.

వేప: ఎన్నో ఔషధ గుణాలు కలిగిన వేప.. సహజసిద్ధమైన పురుగుమందుగా పనిచేస్తుంది. ఇప్పటికీ ఊళ్లలో దోమలు, క్రిమికీటకాలను తరిమేసేందుకు వేపాకులను కాల్చి.. పొగబెడుతుంటారు. వేపనూనెతోనూ దోమలను తరిమికొట్టొచ్చు. కాబట్టి, మీ పెరటి తోటలో ఓ వేప మొక్కను నాటండి. ఇప్పుడు 'బోన్సాయ్' రూపంలోనూ వేప చెట్లు పెరుగుతున్నాయి. వాటిని బాల్కనీలో పెంచుకోండి.


లావెండర్: ఈ మొక్కల వాసన చాలా ఘాటుగా ఉంటుంది. దోమలను తరిమేస్తుంది. ఇంటి గుమ్మం, కిటికీల దగ్గర లావెండర్ మొక్కలను పెంచితే.. ఇంటికి కొత్త అందం రావడంతోపాటు దోమల బాధ కూడా తప్పుతుంది.

తులసి: వీటి ఆకుల నుంచి సుగంధమైన, ఘాటు వాసనలు వస్తాయి. ఇవి మనిషికి ఆరోగ్యాన్ని అందిస్తే.. దోమలకు అసహ్యంగా ఉంటాయి. అందుకే.. తులసి మొక్క ఉన్నచోట దోమలు వృద్ధిచెందవు. ఓ తులసి మొక్క పెంచడం వల్ల.. ఇల్లు మొత్తం ఔషధ గుణాలతో కూడిన గాలి వ్యాపిస్తుంది. ఆరోగ్యానికీ మేలుచేస్తుంది.

# ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రభుత్వ బడి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల రాష్ట్రంలోనే తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటోంది. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలతో ఈ పాఠశాల అంతర్జాతీయ స్థాయిని తలపిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఇక్కడ చేరడం విశేషం.తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల నిలుస్తోంది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ ' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాల నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో పూర్తిస్థాయి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తూ ఇంటర్నేషనల్ స్కూల్‌ను తలపిస్తోంది.ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను టీపీఎస్‌లుగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల, మంచాల పాఠశాలలను. నాగర్‌కర్నూల్ జిల్లాలో వంగూరు, పోల్కమ్‌పల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు. ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమోక్రటిక్ ఫోరమ్ (ఎస్‌డీఎఫ్) నుంచి దాదాపు రూ.3 కోట్లు విరాళంగా అందగా.. ఆ నిధులతో దాదాపు ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి.తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు సెమీ రెసిడెన్షియల్ తరహాలో పనిచేస్తాయి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. నర్సరీలో చేరిన విద్యార్థులు పదో తరగతి లేదా ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఇతర గ్రామాల విద్యార్థుల కోసం బస్సులు, నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇస్తారు. సైన్స్, గణితం, ఆంగ్ల ల్యాబ్‌లు, అంతర్జాతీయ స్థాయి పాఠశాలల్లో ఉండే అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తున్నారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ప్రత్యేక క్రీడా స్థలం ఏర్పాటు చేశారు.గత ఏడాది వరకు కేవలం 760 మంది విద్యార్థులు ఉన్న ఈ ప్రాంగణంలో.. టీపీఎస్ ప్రకటన ప్రభావంతో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య దాదాపు 1,600కి పెరిగింది. కొత్తగా చేరిన వారిలో 80 శాతానికి పైగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారే కావడం విశేషం. సుమారు 80 మంది ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కూడా ఇక్కడే చేరారు. ప్రస్తుతం మూడు బస్సులు కొనుగోలు చేయగా.. మరికొన్ని సమకూర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.టీపీఎస్‌లను తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌కు అప్పగించగా.. కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆరుట్ల పాఠశాలకు రూ.9.86 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు. ఉపాధి హామీ పథకం కింద కేవలం రూ.కోటి మాత్రమే విడుదలైంది. ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేస్తే డైనింగ్ హాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేయవచ్చని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరుతున్నారు. మిగిలిన మూడు పైలట్ పాఠశాలల నిర్మాణానికి కూడా ఆర్కిటెక్ట్‌లు డిజైన్లు రూపొందిస్తున్నారు.

# హైదరాబాద్‌లో మారుతున్న ఐటీ స్వరూపం



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో స్వర్ణయుగం ముగిసి, ఒత్తిడి పెరిగింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, కృత్రిమ మేధస్సు రాకతో ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి ఏర్పడ్డాయి. టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఖర్చులను తగ్గించుకోవడానికి.. ఏఐ లో పెట్టుబడులు పెంచడానికి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోనిదే ఉద్యోగ భద్రత కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. హైదరాబాద్ నగరంలోని ఐటీ ఉద్యోగుల జీవితం ఒక సుస్థిర స్వర్ణయుగంలా ఉండేది. వారానికి ఐదు రోజులు మాత్రమే పని.. భారీ వేతనాలు.. తరచూ బోనస్‌లు, వేతన పెరుగుదల వంటి అద్భుత అవకాశాలు ఉండేవి. కంపెనీలు మారితే చాలు, జీతాలు ఆకాశాన్ని తాకేవి. వివాహ సంబంధాల కోసం ఐటీ ఉద్యోగుల వెనుక క్యూ కట్టేవారు. కానీ.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది.మారుతున్న ఆర్థిక పరిస్థితులు , సాంకేతిక సేవలకు తగ్గిన గిరాకీ కారణంగా, హైదరాబాద్ ఐటీ పరిశ్రమ కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి వంటి సవాళ్లు ఉద్యోగులలో భయాన్ని పెంచుతున్నాయి. కోర్ ఇంజనీరింగ్ విభాగాలలో డిమాండ్ తగ్గడంతో.. బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో సాఫ్ట్‌వేర్ రంగం వైపు మళ్లుతున్నారు. నైపుణ్యాలు లేకపోయినా, కోర్సులు చదివే వారి సంఖ్య పెరుగుతున్నా.. అందుకు తగ్గ ఉద్యోగాలు మార్కెట్‌లో లేకపోవడంతో హైదరాబాద్‌లో నిరుద్యోగం పెరిగి, యువతలో నిరాశ ఆవహిస్తోంది.సాంప్రదాయకం గా హైదరాబాద్ స్థిరమైన ఉద్యోగాలకు కేంద్రంగా ఉండేది. కానీ.. ప్రస్తుత అనిశ్చిత వాతావరణం ఉద్యోగుల భద్రతను ప్రశ్నిస్తుందనే చెప్పాలి. ఎంతో మంది బిక్కుబిక్కుబంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు పెద్ద సవాలుగా కృత్రిమ మేధస్సు మారుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఏఐ రాకతో, మానవ శ్రమతో చేసే పనులు ఆటోమేషన్‌కు గురవుతున్నాయి. దీనివల్ల నైపుణ్యం లేనివారు.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమను తాము అప్ డేట్ చేసుకోని ఎంతటి అనుభవం ఉన్న ఉద్యోగి అయినా ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోంది. దేశంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థల్లో ఒకటైన టీసీఎస్ సైతం, ఆటోమేషన్ యుగానికి మారలేని ఉద్యోగులను వెనక్కి పంపిస్తోంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు అయిన గూగుల్ వంటివి కూడా ఖర్చులు తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించడం అనేది, తమ పెట్టుబడులను కృత్రిమ మేధస్సు వంటి అత్యంత కీలకంగా భావించే రంగాలకు తరలించడానికి చేపట్టిన వ్యూహాత్మక పునర్నిర్మాణంగా చెప్పుకోవచ్చు. డేటా విశ్లేషణ, పాత ప్లాట్‌ఫామ్ డిజైన్ వంటి సాంప్రదాయ ఉద్యోగాలు వేగంగా ఆటోమేషన్ అవుతున్నాయి. కాబట్టి.. ప్రస్తుతం ఉద్యోగులు నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.



# అమెరికా బెదిరింపుల పర్వాన్ని ఆపాలి

వెనిజులాలో ఉద్రిక్తతలను తగ్గించాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్య దేశాలు కోరాయి. వెనిజులాలో నెలకొన్న పరిస్థితులపై భద్రతా మండలి మంగళవారం అత్యవసర సమావేశం జరిపింది. ఆ దేశంలో ఉద్రిక్తతలను మరింత రెచ్చగొట్టకుండా నివారించేందుకు సంయమనం పాటించాలని, ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని గౌరవించాలని మెజారిటీ భద్రతా మండలి సభ్య దేశాలు కోరాయి. అమెరికా ఆకాంక్ష వెనిజులాతో ఆగదని ఐక్యరాజ్య సమితితో వెనిజులా శాశ్వత ప్రతినిధి శామ్యూల్ మోంకాడా అకోస్టా వ్యాఖ్యానించారు. ఈ ఆకాంక్ష ఖండాంతర స్థాయిదని అన్నారు. ఈ ఖండ భవిష్యత్ తమదేనని అమెరికా ప్రభుత్వం తన జాతీయ భద్రతా వ్యూహంలో పేర్కొందని అన్నారు. వెనిజులా అభ్యర్థన మేరకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఐక్యరాజ్య సమితి నిర్మాణంలో, నిబంధనావళి రూపకల్పనలో అవిభాజ్య మైన దేశంగా వున్న అమెరికా, ఈ రోజు పశ్చిమార్ధ అర్ధగోళంలో అన్ని దేశాల ప్రాథమిక హక్కులపై తనదైన ముద్ర వేయాలని భావిస్తోందని అన్నారు. తద్వారా అంతర్జాతీయ చట్టాలకు, శాంతి, భద్రతలకు ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. వెనిజులా చమురు ట్యాంకర్లను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడాన్ని, మొత్తంగా వెనిజులాపై నౌకాదళ ఆంక్షలు విధించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా రాయబారి వాసిలీ నెబెంజియా అన్నారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ చట్టాలకు సంబంధించిన అన్ని నిబంధనలను, ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నాయన్నారు. చైనా డిప్యూటీ శాశ్వత ప్రతినిధి సన్ లెయి మాట్లాడుతూ, వెనిజులాపై సాగిస్తున్న బెదిరింపుల పర్వాన్ని తక్షణమే ఆపాలని అమెరికాను డిమాండ్ చేశారు.

# యాషెస్ ఓటమిపై మోంటీ పనేసర్ సంచలన వ్యాఖ్యలు...



యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు ఎదుర్కొన్న పరాజయంపై ఆ దేశ మాజీ స్పిన్నర్ మోంటీ పనేసర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లండ్ టెస్టు క్రికెట్‌లో సమూల మార్పులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న కోచింగ్ విధానం ఆస్ట్రేలియా వంటి పటిష్టమైన జట్లను ఎదుర్కోవడానికి సరిపోవడం లేదని, అందుకే కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా జట్టును విజయపథంలో నడిపించే సత్తా ఉన్న వ్యూహకర్త అవసరమని పనేసర్ స్పష్టం చేశారు. ప్రస్తుత హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ స్థానంలో టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రిని నియమిస్తే బాగుంటుందని పనేసర్ ప్రతిపాదించారు. ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టును ఎలా ఓడించాలో రవిశాస్త్రికి బాగా తెలుసని ఆయన కొనియాడారు. కేవలం బ్యాటింగ్ నైపుణ్యాలు మాత్రమే కాకుండా, ఆటగాళ్లలో మానసిక స్థైర్యాన్ని నింపడంలో రవిశాస్త్రి దిట్టని పేర్కొన్నారు. ఇంగ్లండ్ జట్టుకు ప్రస్తుతం అటువంటి దూకుడుతో కూడిన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని ఆయన వివరించారు. రవిశాస్త్రి కోచ్‌గా ఉన్న సమయంలో భారత జట్టు సాధించిన అద్భుత విజయాలను పనేసర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2018-19 మరియు 2020-21 సీజన్లలో ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత జట్టు వరుసగా రెండుసార్లు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. క్లిష్ట పరిస్థితుల్లో కూడా పట్టుదలతో పోరాడి ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపైనే మట్టికరిపించిన ఘనత రవిశాస్త్రి వ్యూహాలకు దక్కుతుందని పనేసర్ విశ్లేషించారు. ఆస్ట్రేలియాను వ్యూహాత్మకంగా ఎదుర్కోవడంలో రవిశాస్త్రికి ఉన్న అనుభవం ఇంగ్లండ్ జట్టుకు పెద్ద ఆస్తి అవుతుందని మోంటీ పనేసర్ అన్నారు.

కేవలం పాత పద్ధతుల్లో కాకుండా, ప్రత్యర్థి బలహీనతలను దెబ్బతీసేలా ప్రణాళికలు రచించే కోచ్ ఇంగ్లండ్‌కు కావాలని ఆయన కోరారు. రవిశాస్త్రి వంటి వ్యక్తి జట్టులో చేరితే ఇంగ్లండ్ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, భవిష్యత్తులో యాషెస్ సిరీస్‌ను తిరిగి దక్కించుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన గట్టిగా చెప్పారు. ఇంగ్లండ్ జట్టుకు ప్రస్తుతం అటువంటి దూకుడుతో కూడిన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని ఆయన వివరించారు. రవిశాస్త్రి కోచ్‌గా ఉన్న సమయంలో భారత జట్టు సాధించిన అద్భుత విజయాలను పనేసర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# కర్ణాటకలో తప్పిన పెను ప్రమాదం..!

బెంగళూరు: కర్ణాటక రాష్ట్రంలో చోటుచేసుకున్న ఒక భారీ రోడ్డు ప్రమాదం నుంచి ఓ పాఠశాల బస్సు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. సమాచారం ప్రకారం, ఒక ప్రైవేటు బస్సు వెనుక వైపే ఈ పాఠశాల బస్సు కూడా ప్రయాణిస్తోంది. అకస్మాత్తుగా ఎదురుగా వస్తున్న లారీ సదరు ప్రైవేటు బస్సును బలంగా ఢీకొనడంతో ఒక్కసారిగా అక్కడ భీభత్సం నెలకొంది. అయితే, స్కూల్ బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సును పక్కకు తిప్పడంతో పెను ముప్పు తప్పింది. ప్రమాద సమయంలో పాఠశాల బస్సులో సుమారు 60మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారులు గుర్తిం చారు. వీరంతా బెంగళూరు నగరం నుండి ఉత్తర కన్నడ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన దండేలికి విహారయాత్ర (ట్రిప్) కోసం వెళ్తున్నారు. ఒక్క క్షణం డ్రైవర్ అప్రమత్తంగా లేకపోయినా, ఈ విద్యార్థులు కూడా ప్రమాదానికి గురయ్యేవారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పిల్లలందరూ సురక్షితంగా ఉండటంతో తల్లిదండ్రులు మరియు విద్యాసంస్థల ప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ దురదృష్టకర సంఘటనపై ప్రధానమంత్రి కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే, ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ?50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# 2025లో అత్యధికంగా అమ్ముడైన కారుగా మారుతీ డిజైర్




భారత ఆటోమొబైల్ మార్కెట్లో ఎస్‌యూవీల హవా కొనసాగుతున్నప్పటికీ, 2025లో అందరినీ ఆశ్చర్యపరుస్తూ మారుతీ సుజుకీ డిజైర్ సెడాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది అత్యధికంగా అమ్ముడైన కారుగా రికార్డు సృష్టించింది. ప్రముఖ ఎస్‌యూవీ మోడళ్లయిన హ్యుందాయ్ క్రెటా, టాటా నెక్సాన్‌లను వెనక్కి నెట్టి డిజైర్ టాప్ ప్లేస్‌కు చేరుకోవడం విశేషం. 2025లో ఇప్పటివరకు 1,95,416 యూనిట్ల డిజైర్ కార్లు అమ్ముడయ్యాయి. గత 41 ఏళ్లలో ఒక సెడాన్ మోడల్ అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలవడం ఇది రెండోసారి మాత్రమే. దీని తర్వాత 1,87,968 యూనిట్ల అమ్మకాలతో హ్యుందాయ్ క్రెటా రెండో స్థానంలో, 1,81,186 యూనిట్లతో టాటా నెక్సాన్ మూడో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుతం దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్లో ఎస్‌యూవీల వాటానే 55 శాతంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో టాప్-10 బెస్ట్ సెల్లింగ్ కార్ల జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక సెడాన్ మారుతీ డిజైర్ కావడం గమనార్హం. ఈ జాబితాలో 6 ఎస్‌యూవీలు, 2 హ్యాచ్‌బ్యాక్‌లు, ఒక ఎంపీవీ మోడల్ ఉన్నాయి. ఈ టాప్-10 జాబితాలో మారుతీ సుజుకీకి చెందిన 6 మోడళ్లు ఉండగా, టాటా మోటార్స్ నుంచి రెండు, మహీంద్రా, హ్యుందాయ్ నుంచి చెరొకటి ఉన్నాయి. జాబితాలో తర్వాతి స్థానాల్లో మారుతీ వ్యాగన్ ఆర్ (1,79,663), ఎర్టిగా (1,75,404), స్విఫ్ట్ (1,70,494), మహీంద్రా స్కార్పియో (1,61,103), మారుతీ ఫ్రాంక్స్ (1,59,188), బ్రెజ్జా (1,57,606), టాటా పంచ్ (1,57,522) ఉన్నాయి. ఇటీవల జీఎస్టీ తగ్గింపు, పండుగ సీజన్ ఆఫర్లు, ఇయర్ ఎండ్ డిస్కౌంట్ల కారణంగా కార్ల ధరలు తగ్గడం వంటి అంశాలు అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి.

గత 41 ఏళ్లలో ఒక సెడాన్ మోడల్ అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలవడం ఇది రెండోసారి మాత్రమే. దీని తర్వాత 1,87,968 యూనిట్ల అమ్మకాలతో హ్యుందాయ్ క్రెటా రెండో స్థానంలో, 1,81,186 యూనిట్లతో టాటా నెక్సాన్ మూడో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుతం దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్లో ఎస్‌యూవీల వాటానే 55 శాతంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో టాప్-10 బెస్ట్ సెల్లింగ్ కార్ల జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక సెడాన్ మారుతీ డిజైర్ కావడం గమనార్హం.

# శాంసంగ్ ఇండియా ఐపీఓ లేనట్లే...




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ తన భారత వ్యాపారాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసే ఆలోచన ప్రస్తుతానికైతే లేదని స్పష్టం చేసింది. తన అన్ని ఉత్పత్తుల్లో కృత్రిమ మేధ (ఏఐ)ను అందిపుచ్చుకోవడంతో పాటు, విక్రయాలు పెంచుకునేందుకు వినియోగదారు రుణ విభాగాన్ని మరింత విస్తరించాలని భావిస్తున్నట్లు తెలిపింది. శాంసంగ్ ఆగ్నేయాసియా ప్రెసిడెంట్, సీఈఓ జేబీ పార్క్ మాట్లాడుతూ 'భారత్‌లో తయారీని మరింత విస్తృతం చేయాలనుకుంటున్నాం. ఇక్కడ మొబైల్ ఫోన్ డిస్‌ప్లే తయారీ నిమిత్తం ,ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకానికి దరఖాస్తు చేసుకున్నామ'ని తెలిపారు. భారత విభాగాన్ని పబ్లిక్ ఇష్యూకు తెచ్చే అవకాశాలపై ప్రశ్నించగా..'లేదు. ఇప్పటికైతే అటువంటి ప్రణాళికలేమీ లేవు' అని స్పష్టం చేశారు. కార్పొరేట్ బాండ్లు, సంస్థాగత రుణాల ద్వారా నిధులు సమీకరిస్తామని అన్నారు. వడ్డీలేని రుణాలను గృహోపకరణాలకూ అందించాలని శాంసంగ్ భావిస్తున్నట్లు పార్క్ తెలిపారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లను వడ్డీ రహిత నెలవారీ సులభ వాయిదాల్లో కొనుగోలు చేసుకునే అవకాశాన్ని సంస్థ కల్పిస్తోంది. మొత్తం స్మార్ట్‌ఫోన్ల విక్రయాల్లో 40 శాతానికి పైగా రుణం పైనే కొంటున్నారని పార్క్ తెలిపారు. ఇకపై ఎల్ఈడీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజరేటర్ల వంటి వాటికీ ఈ సదుపాయాన్ని కల్పించాలనుకుంటున్నట్లు వివరించారు.

# దేశంలో లక్షకు మించి పెట్రోల్ పంపులు



దేశీయంగా పెట్రోల్, డీజిల్ వినియోగానికి తగినట్లుగా, వాటి విక్రయ కేంద్రాల సంఖ్య అధికమవుతోంది. గత దశాబ్దకాలంలోనే దేశంలోని పెట్రోల్ పంపుల సంఖ్య రెట్టింపైందని చమురు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది నవంబరు చివరికి 1,00,266 పెట్రోల్ పంపులున్నాయని.. 2015లో ఈ సంఖ్య 50,451 మాత్రమేనని వెల్లడించింది. వాహన కొనుగోళ్లు భారీగా పెరిగినందున, గ్రామీణ ప్రాంతాలతో పాటు జాతీయ రహదారుల వెంబడీ పెట్రోల్ పంపుల విస్తరణ అధికమవుతోంది. అమెరికా, చైనా తరవాత మనదేశమే అధికంగా పెట్రోల్ పంపులను కలిగిన దేశాల్లో అమెరికా (1,96,643), చైనా (1,15,228) తర్వాత మనదేశమే ఉంది. దేశీయంగా ప్రభుత్వరంగ సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) ఆధ్వర్యంలోనే 90% పైగా పెట్రోల్ పంపులున్నాయి. ప్రైవేట్ రంగ సంస్థల్లో రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్ అనుబంధ సంస్థ నయారా ఎనర్జీ లిమిటెడ్ 6,921, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ – బీపీ సంయుక్తంగా 2,114, షెల్ 346 పెట్రోల్ పంపులను నిర్వహిస్తున్నాయి. 2003-04లో 27 పెట్రోల్ పంపులతో మనదేశంలో ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలు ఆరంభమయ్యాయి. 2015లో మొత్తం 50,451 పెట్రోల్ పంపుల్లో ప్రైవేటువి 2,967 (5.9%), కాగా ప్రస్తుతం వాటి వాటా 9.3 శాతానికి పెరిగింది. మన దేశంలో అత్యధికంగా 41,664 పెట్రోల్ పంపులను ఐఓసీ, 24,605 కేంద్రాలను బీపీసీఎల్, 24,418 పంపులను హెచ్‌పీసీఎల్ నిర్వహిస్తున్నాయి. మొత్తం పంపుల్లో గ్రామీణ ప్రాంతాల వాటా దశాబ్దం క్రితం 22% కాగా.. ఇప్పుడు 29 శాతానికి పెరిగింది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్‌తో పాటు సీఎన్‌జీ, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలను కూడా ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు.


## 10 నెలల్లో నాలుగు రెట్లు పెరిగిన రష్యా మద్యం దిగుమతులు



ఈ ఏడాది రష్యా నుంచి భారత్‌కు పెద్ద ఎత్తున మద్యం దిగుమతులు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 10 నెలల్లో భారత్‌కు రష్యా స్పిరిట్స్ ఎగుమతులు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయని రష్యా వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఫెడరల్ సెంటర్ ఫర్ అగ్రికల్చరల్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ డేటా పేర్కొంది. దీనివల్ల రష్యా ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా మారిందని రష్యా మీడియా అభిప్రాయపడింది. రష్యాకు చెందిన ప్రముఖ ఆర్థిక, వాణిజ్య దినపత్రిక 'వెడొమోస్టి'..

రష్యా వోడ్కా, ఇతర ఆల్కహాలిక్ డ్రింక్స్ ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా అభివృద్ధి చెందుతోంది. 2025, మొదటి పది నెలల కాలంలో రష్యా ఎగుమతిదారులు వోడ్కా, జిన్, విస్కీ, లిక్కర్‌లతో సహా సుమారు 520 టన్నుల స్పిరిట్‌ను భారత్‌కు రవాణా చేశారు. వీటి విలువ రూ. 8 కోట్లకు పైనే ఉంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పరిమాణంలో మూడు రెట్లు, నగదు పరంగా నాలుగు రెట్లు ఎక్కువని వెల్లడించింది. మొత్తం ఎగుమతుల్లో వోడ్కా అగ్రస్థానంలో ఉంది. 10 నెలల్లో దీని ఎగుమతులు విలువ సుమారు రూ. 6.82 కోట్లుగా ఉన్నాయని వేడోమోస్టి పేర్కొంది.


# జీమెయిల్ అడ్రస్ మార్చుకునే సదుపాయం తీసుకురానున్న గూగుల్




గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ త్వరలో సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం యూజర్లు వాడుతున్న మెయిడ్ ఐడీకి సంబంధించి మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలని భావిస్తోంది. ప్రస్తుతం యూజర్లు తమ ఈ-మెయిల్ అడ్రస్‌ను మార్చుకునే అవకాశం లేదు. అవసరం అనుకుంటే కొత్త అకౌంట్‌ను ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు గూగుల్ క్రమంగా ఇప్పటికే ఉన్న అకౌంట్లనే మార్పు చేసుకునే వీలు కల్పించనుంది.

ఈ అప్‌డేట్‌తో యూజర్లు ప్రస్తుతం ఉపయోగిస్తున్న జీమెయిల్ అకౌంట్‌తోనే కొత్త మెయిల్ పేరుకు మారవచ్చు. అలా మార్పులు చేసిన తర్వాత, పాత జీమెయిల్ అకౌంట్ అడ్రస్‌కు మారుపేరుగా మాత్రమే ఉంటుంది. కాబట్టి, పాత, కొత్త మెయిల్ అడ్రస్‌లకు పంపిన ఈమెయిల్స్ ఒకే ఇన్‌బాక్స్‌కు వస్తాయి. యూజర్లు ఏ మెయిల్ ఐడీనైనా ఉపయోగించి గూగుల్ సర్వీసెస్ కోసం సైన్-ఇన్ అవ్వొచ్చు. అయితే, మెయిల్ అడ్రస్ మార్పు వల్ల ఎలాంటి డేటా నష్టం ఉండదని, అన్ని ఈమెయిల్, ఫోటోలు, ఫైల్స్, మెసేజెస్, యాప్ డేటా అలాగే ఉంటుంది. పాత జీమెయిల్ అడ్రస్ యూజర్‌కే ఉంటుందని, దాన్ని ఇంకొకరెవరూ వాడుకోలేరని గూగుల్ స్పష్టం చేసింది. అయితే, మెయిల్ అడ్రస్ మార్పునకు సంబంధించి కొన్ని షరతులు కూడా ఉన్నాయి. మెయిల్ అడ్రస్ మార్చిన తర్వాత యూజర్లు దన్ని 12 నెలల పాటు మళ్లీ మార్చుకునే, తొలగించే అవకాశం ఉండదు. ఏ అకౌంట్ అయినా దాని జీమెయిల్ అడ్రస్‌ను మూడుసార్లు మాత్రమే మార్చుకునే వీలుంటుందని గూగుల్ పేర్కొంది.

# ఐఫోన్ ఎస్‌ఈ సహా పలు మోడళ్లకు యాపిల్ గుడ్‌బై...




టెక్ దిగ్గజం యాపిల్ ఈ ఏడాది అనేక రకాల స్మార్ట్‌ఫోన్ మోడళ్లతో పాటు ఐప్యాడ్, మ్యాక్, వాచ్, ఇతర డివైజ్‌లను గుడ్‌బై చెప్తోంది. థర్డ్ పార్టీ రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి చోట్ల ఆయా ఫోన్లు అందుబాటులో ఉంటాయి. కానీ, స్టాక్ పూర్తయిన తర్వాత అవి కూడా మార్కెట్ల నుంచి పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉంటుంది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్‌ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్‌ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు. ఐప్యాడ్‌లకు సంబంధించి ఐప్యాడ్ ప్రో(ఎం4 చిప్), ఐప్యాడ్ ఎయిర్ (ఎం2), ఐప్యాడ్(10 జనరేషన్), యాపిల్ వాచ్ అల్ట్రా 2, యాపిల్ వాచ్ సిరీస్ 10, యాపిల్ వాచ్ ఎస్‌ఈ (సెకెండ్ జనరేషన్) సహా మ్యాక్‌బుక్‌లో పలు డివైజ్‌లను కూడా అమ్మకాల నుంచి తొలగించింది. ఇతర పరికరాల్లో ఎయిర్‌పాడ్స్ ప్రో(సెకెండ్ జనరేషన్), విజన్ ప్రో(ఎం2 వెర్షన్) వంటి వాటి విక్రయాలను నిలిపేసింది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్‌ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్‌ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు.

## 'హెర్బల్ టీ' లేబుల్‌పై వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ వార్నింగ్



గత కొంతకాలంగా హెర్బల్ టీ పేరుతో రకరకాల మొక్కలు, మూలికలతో చేసిన టీ పొడుల బ్రాండ్లు పెరిగాయి. కొన్ని పెద్ద ఎఫ్ఎంసీజీ కంపెనీలు సైతం రకరకాల మొక్కల మిశ్రమాలతో తయారైన టీ రకాలను విక్రయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి వాటిని హెర్బల్ టీ పేరుతో విక్రయించవద్దని ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎసేఐ) కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు మొక్కలు, మూలికలతో చేసిన టీగా పేర్కొనవద్దని స్పష్టం చేసింది. సాధారణంగా తేయాకు నుంచి సేకరించినవి కాకపోవడంతో వల్ల టీగా పరిగణించవద్దని, అలా చేస్తే చట్ట ప్రకారం తప్పుదోవ పట్టించినట్టు, నకిలీ ప్రచారం నిర్వహించినట్టుగా భావించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఇటీవల హెర్బల్ టీ, ఫ్లవర్ టీ, రూయిబోస్ పేర్లతో అమ్మకాలు జరుగుతున్నాయి. ఇవి తేయాకు నుంచి సేకరించినవి కావని ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. సాధారణంగా కాంగ్రీ టీ, గ్రీన్ టీ, ఇన్‌స్టంట్ టీలను మాత్రమే టీగా వ్యవహరించవచ్చు.

# రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా...




ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైల్ లోన్లపై వడ్డీ రేట్లను తగ్గించినట్టు ప్రకటించింది. వివిధ రుణాలను బట్టి 30 బేసిస్ పాయింట్లు మొదలుకొని 160 బేసిస్ పాయింట్ల వరకు కోత విధించినట్టు బ్యాంకు అధికారిక ప్రకటనలో తెలిపింది. సవరించిన వడ్డీ రేట్లు డిసెంబర్ 18 నుంచే అమల్లోకి వచ్చాయని పేర్కొంది. ఈ నిర్ణయంతో గృహ రుణాల వడ్డీ రేట్లు 30 బేసిస్ పాయింట్లు తగ్గాయని, దీనివల్ల గతంలో ఇళ్ల రుణాలపై వడ్డీ 7.45 శాతం వర్తించగా, ఇప్పుడిది 7.15 శాతానికి చేరిందని బ్యాంకు వివరించింది. వాహన రుణాలపై వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో ఈ రుణాలు 7.50 శాతం నుంచి, వ్యక్తిగత రుణాలపై అత్యధికంగా 160 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో ఇవి 8.75 శాతం నుంచి లోన్లు మొదలవుతాయి. వడ్డీ రేట్ల తగ్గింపుతో పాటు అర్హత కలిగిన గ్రీన్ ఫైనాన్స్ కింద ఇళ్ల, వాహన రుణాలపై అదనంగా 0.10 శాతం రాయితీ ఇస్తున్నట్టు బ్యాంకు స్పష్టం చేసింది.

ఈ నెల ప్రారంభంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగానే వివిధ బ్యాంకు రిటైల్ రుణాలపై వడ్డీని తగ్గిస్తున్నాయి.

# పెళ్లైన ఇన్ని రోజులకు ఆ ఫొటోలు షేర్ చేసిన సమంత



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. 'ఏమాయ చేశావే' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిన్నది.. ఇండస్ట్రీకి వచ్చిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ రేంజ్‌కి వెళ్లిపోయింది. ఇక అక్కినేని హీరో నాగచైతన్య తో ప్రేమలో పడి అతన్నే మ్యారేజ్ చేసుకున్న ఈ బ్యూటీ ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకొని విడిపోయారు. ఆ తర్వాత మయోసైటీస్ వ్యాధి బారిన పడి కొన్ని రోజులు సినిమాలకు దూరమైంది. ఆ తర్వాత శుభం మూవీతో నిర్మాతగా ఎంట్రీ ఇచ్చింది. ఇక ఆమె పర్సనల్ విషయానికి వస్తే.. రీసెంట్‌గా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో పెళ్లిపీటలెక్కింది. కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్‌లో యోగా ఆశ్రమంలో ఉన్న లింగ భైరవి ఆలయంలో వీరి పెళ్లి జరిగింది. ఈ విషయాన్ని ఈ చిన్నదే స్వయంగా తమ పెళ్లి ఫొటోలు షేర్ చేయడంతో అందరికీ ఈ విషయం తెలిసింది. ఇక మ్యారేజ్ తర్వాత మళ్లీ తమ ప్రొఫెషనల్ వర్క్‌లో బిజీ అయిపోయింది సమంత. సామ్ ఇప్పుడు 'మా ఇంటి బంగారం' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాకు సామ్‌నే నిర్మాతగా వ్యవహరిస్తోంది. దీనికి లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఇందులో బాలీవుడ్ ప్రముఖ నటుడు కాంతార విలన్ గుల్షన్ దేవయ్య ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

## చర్చనీయాంశంగా మారిన కామెంట్స్....!



బోల్డ్ పాత్రలతో ఫుల్ పాపులారిటీ సంపాదించుకున్న శోభిత ధూళిపాళ అక్కినేని నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇక వివాహం తర్వాత నుంచి శోభిత పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయింది. త్వరలోనే మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ధూళిపాళ షాకింగ్ కామెంట్స్ చేసి నాగచైతన్యకు షాకిచ్చింది. తనకు నచ్చిన హీరో ప్రభాస్ అని చెప్పడం గమనార్హం. "ప్రభాస్ నా అభిమాన హీరో మాత్రమే కాదు.. నా మనసుకు ఎంతో దగ్గరైన నటుడు. ముఖ్యంగా 'ఛత్రపతి' సినిమా అంటే నాకు అపారమైన ఇష్టం. ఇప్పటికీ ఆ మూవీ చూస్తే అదే ఉత్సాహం, అదే ఎమోషన్ కలుగుతుంది. డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్ అన్నీ కలిసినప్పుడు వచ్చే ఫీల్ మాటల్లో చెప్పలేనిది. ప్రభాస్ నటనలో సహజత్వం, గంభీరత, సింప్లిసిటీ అన్నీ సమానంగా కనిపిస్తాయి. యాక్షన్ సీన్స్‌లో పవర్‌ఫుల్‌గా కనిపిస్తూనే, భావోద్వేగ సన్నివేశాల్లో ఎంతో లోతుగా నటించగలగడం ఆయన ప్రత్యేకత. అందుకే ప్రభాస్ చేసిన చాలా సినిమాలు నాకు ఎంతో నచ్చుతాయి. 'బాహుబలి' వంటి సినిమాలతో ఆయన భారతదేశం గర్వపడే స్థాయికి ఎదగడం అభిమానిగా నాకు ఎంతో ఆనందంగా అనిపించింది. అంతటి స్టార్ అయినా కూడా వినయం, సరళతతో ఉండడం ప్రభాస్‌ను మరింత గొప్ప మనిషిగా నిలబెడుతుంది. ఆయన సినిమాల కోసం ఎంతకాలమైనా ఎదురుచూడ గలిగే ఓ అభిమాని మనసు నాకు ఉంది. ప్రేరణ. నటన, ఓర్పు, అంకితభావం అన్నింటికీ ఆయన నిలువెత్తు ఉదాహరణ. కూడా ఆయన నుంచి మరెన్నో గొప్ప సినిమాలు రావాలని, ప్రేక్షకులను అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు భర్తను కాకుండా ప్రభాస్ అని చెప్పి షాకిచ్చిందని పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. అది అక్కినేని హీరోలకు పెద్ద అవమానకరం అని అంటున్నారు. మరికొందరు ఎవరి వ్యక్తిగత ఇష్టాలు వారికి ఉంటాయని అందులో తప్పేముందని వాదిస్తున్నారు.

## కేసులు వెయ్యడం మాకూడా తెలుసు...



ప్రస్తుతం ఎక్కడ చూసినా శివాజీ వివాదానికి సంబంధించిన వార్తలే మార్మోగిపోతున్నాయి. 'దండోరా' ఈవెంట్‌లో ఆయన హీరోయిన్ల సామాన్లపై చేసిన వ్యాఖ్యలు ఎంత పెద్ద చర్చకు దారితీశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనసూయ, చిన్మయి, పాయల్, వంటి వారు శివాజీని తప్పుపడుతూ పలు సంచలన పోస్టులు చేస్తున్నారు. సోషల్ మీడియాలో మొత్తం శివాజీ పేరే కనిపిస్తోంది. ఇక ఆయన వల్ల టాలీవుడ్ ఇండస్ట్రీ రెండు వర్గాలుగా విడిపోయింది. కొందరు శివాజీ చెప్పింది నిజమని అంటుంటే.. మరికొందరు మాత్రం ఆయన కామెంట్స్‌ను తప్పుపడుతున్నారు. వ్యతిరేకంగా పలు పోస్టులు పెడుతున్నారు. ఇక టాలీవుడ్ నటి కరాటే కళ్యాణి మాత్రం శివాజీకి సపోర్ట్‌గా నిలుస్తూ.. చిన్మయి, అనసూయ వంటి వారికి కౌంటర్లు వేస్తోంది. ఈక్రమంలోనే శివాజీ హీరోయిన్లకు క్షమాపణలు చెప్పినప్పటికీ ఈ వివాదానికి చెక్ పడటం లేదు. శివాజీ, అనసూయ, కరాటే కళ్యాణిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా, కరాటే కళ్యాణి సంచలన పోస్ట్ పెట్టింది. "బట్టలు సరిగ్గా వేసుకోమని చెప్పడం కూడా తప్పేనా? వ్యక్తిగత స్వేచ్ఛకు నేను వ్యతిరేకం కాదు.

## 'డ్రాగన్' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది

'సప్తసాగరాలు దాటి' సినిమాతో ఊహించని ఫాలోయింగ్ రాబట్టుకుని క్రేజీ హీరోయిన్‌గా ఇండస్ట్రీలో కొనసాగుతుంది. ఒక్క ప్రాజెక్ట్‌తోనే తనకంటూ ప్రత్యేక ఫేమ్ రాబట్టుకున్న యంగ్ బ్యూటీ రుక్మిణి వసంత్. తెలుగు, తమిళ, కన్నడ మలయాల భాషల్లో వరుస చిత్రాలు చేస్తూ హిట్ తన ఖాతాలో వేసుకుంటుంది. ఇటీవల 'కాంతార: చాప్టర్1' మూవీతో వచ్చిన ఈ భామ సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' మూవీలో నటించనుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా, రుక్మిణి వసంత్ హీరో యష్ 'టాక్సిక్'లోనూ కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె పలు విషయాలు పంచుకుంది. ప్రస్తుతం నేను ఎన్టీఆర్ గారి ప్రతిష్టాత్మక చిత్రం 'డ్రాగన్' లో నటిస్తున్నాను. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా ఉండబోతోందని చెప్పాలి. ఎందుకంటే ఎన్టీఆర్ లాంటి పవర్‌ఫుల్ స్టార్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం నిజంగా గర్వంగా, ఆనందంగా అనిపిస్తుందని చెప్పింది. ఇందులో నా పాత్రకు మంచి ప్రాధాన్యత ఉండబోతుందని, ప్రేక్షకులు తప్పకుండా నన్ను కొత్త కోణంలో చూస్తారని ఆశిస్తున్నానని అంచనాలు పెంచింది. అలాగే తన తదుపరి ప్రాజెక్ట్‌ల గురించి చెప్తూ.. ఇతర సినిమాల గురించి వివరాలు వెల్లడించలేను. ముఖ్యంగా 'టాక్సిక్'



మూవీకి సంబంధించిన అప్‌డేట్స్ గురించి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని నాకు తెలుసు. కానీ మేకర్స్ నిర్ణయం ప్రకారం, నేను ఏమీ చెప్పకూడదు.

## సీనియర్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్...



టాలీవుడ్ యాక్టర్ శివాజీ దండోర ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అందం చీరకట్టులో, ఒళ్లు కనిపించకుండా వేసుకునే బట్టల్లోనే ఉంటుంది. అలా కాకుండా అభ్యంతరకరంగా (సామాన్లు కనిపించేలా) బట్టలు వేసుకుంటే అందులో విలువేముంటుంది? అంటూ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం లేపిన విషయం తెలిసిందే. ఈ కామెంట్స్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవడంతో ఇప్పటికే శివాజీ క్షమాపణలు కూడా తెలియజేశాడు. అలాగే ప్రెస్ మీట్ కూడా పెట్టి తన స్పీచ్‌పై పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు శివాజీ.


అయితే అతను చేసిన వ్యాఖ్యలకు కొంతమంది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంటే మరికొంతమంది మాత్రం అతను చెప్పిన పాయింట్ కరెక్ట్ కానీ వాడిన భాష కరెక్ట్ కాదు అని అతనికి సపోర్టుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ హీరోయిన్ ఇంద్రజ కూడా ఈ ఇష్యూ పై స్పందించింది. జబర్దస్త్ వర్ష నిర్వహిస్తున్న కిస్సిక్ టాక్ షోకు తాజాగా ఇంద్రజ గెస్టుగా వెళ్లారు.

అక్కడ ఇదే విషయం గురించి ఆమెను వర్ష అడుగుగా ఆమె స్పందించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. 'నువ్వు ఒక డ్రెస్సు వేసుకుని పబ్లిక్‌లో వచ్చి లేదా సోషల్ మీడియాలో పెట్టినప్పుడు నీ డ్రెస్ కరెక్ట్ కానప్పుడు, అభ్యంతరకరంగా ఉన్నప్పుడు దాని గురించి కామెంట్స్ చేసే హక్కు, మాట్లాడే హక్కు వాళ్ళకి ఉంటుంది కదా. నేను చెప్పేది ఏంటంటే పబ్లిక్ డెకారమ్ అనేది ఒకటి ఉంటుంది. మనం ఇంట్లో వాళ్లతో, ఫ్రెండ్స్‌తో మాట్లాడినట్టు బయట పబ్లిక్‌లో మాట్లాడము.. మాట్లాడకూడదు. అక్కడ మనం ఒక డెకారమ్ మైంటైన్ చేయాలి. అలాగే కాస్ట్యూమ్స్ విషయంలో, వేసుకునే డ్రెస్సు విషయంలో కూడా ఒక కోడ్ ఉంటుంది. అలా కాకుండా ఇది నా ఇష్టం అనుకుంటే ఓకే కానీ నువ్వు ఎవరు అడగడానికి అని అనడానికి అక్కడ లేదు స్పేస్.. ఎందుకంటే పబ్లిక్‌లో వచ్చినప్పుడు కొంచెం డీసెంట్‌గా ఉండాలి. అలాగే శివాజీ గారు చెప్పిన పాయింట్ కరెక్ట్. కానీ వాడిన భాష చండాలం. మీరు ఇంట్లో మీకు కంఫర్టబుల్‌గా ఏమి వేసుకున్నా, ఎలా ఉన్నా ఎవ్వరూ అడగరు, తప్పుబట్టరు.

## నేను తప్పక అలా చేయాల్సి వచ్చింది....

బిగ్‌బాస్ సీజన్-9 పూర్తి అయినప్పటికీ ఇప్పటికీ ఎంతోమంది ఇందులో పాల్గొన్న కంటెస్టెంట్స్ గురించి మాట్లాడుకుంటున్నారనడంలో అతిశయోక్తి లేదు. తొందరగా అయిపోయిందని కొందరు చాలా బాధపడిపోతున్నారు కూడా. ఇదిలా ఉంటే.. ఈ షోలో పాల్గొన్న కామనర్ మర్యాద మనీష్ అందరికీ సుపరిచితమే. ఇంట్లోకి వెళ్లి రెండో వారానికే ఎలిమినేట్ అయి బయటకు వచ్చేశాడు. కానీ నామినేషన్స్‌లో మళ్లీ లోపలికి వెళ్లి తనూజపై షాకింగ్ కామెంట్ చేశాడు. ముద్దు మాటలతో చెవిలో ముద్ద మందారం పూలు పెడుతుందని అన్నాడు. దీంతో ఆయనపై విమర్శలు వచ్చాయి.

అయితే ఫైనల్ ఎపిసోడ్‌లో తనూజ ఈ విషయంపై స్పందిస్తూ.. మర్యాత మనీష్ మాటలు తనను ఎంతగానో బాధించాయని చెప్పింది. తాను అతని నుంచి క్షమాపణలు కూడా కోరుతున్నట్లు చెప్పడంతో ఈ విషయంపై స్పందించిన మనీష్ ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "ప్రియమైన తనూజ పుట్టస్వామి మీ ఆట గురించి ఎక్కడ నుండి మొదలుపెట్టాలో, ఏం చెప్పాలో అర్థం కావడం లేదు. 105 రోజుల పాటు, ఇంత తెలివైన, అద్భుతమైన ఆట ఆడటం దాదాపు అసాధ్యం.



కానీ మీరు అది చేసి చూపించారు. మీరు ఉధృతంగా, బలంగా పోరాడారు. ఈ సీజన్‌లో నాకు ఇష్టమైన టాప్ 5 ఆటగాళ్లలో మీరు ఎప్పుడూ ఉండేవారు. నేను కొన్నిసార్లు మీకు ఓటు కూడా వేశాను. నాకు చదరంగం అంటే చాలా ఇష్టం.

## ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు



హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబోలో వచ్చిన సినిమా 'వార్-2'. ఇందులో కియారా అద్వానీ,అశుతోష్ రాణా కీలక పాత్రలో కనిపించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వచ్చిన భారీ బడ్జెట్ చిత్రాన్ని యశ్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది ఆగస్టు 14న విడుదలై భారీ డిజాస్టర్‌గా నిలిచింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా ఊహించని విధంగా.. విమర్శలు ఎదుర్కొంది. మొదటిరోజు నుంచే ఈ సినిమా కొందరు కావాలనే ట్రోలింగ్ చేశారు.

పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడంతో నిర్మాతలకు భారీ నష్టాలు వచ్చాయి. ఇక తెలుగు రైట్స్‌ను రూ. 80 కోట్లకు నిర్మాత నాగవంశీ దక్కించుకున్నారు. ఈ సినిమా డిజాస్టర్‌గా మిలిగిపోవడంతో సుమారు రూ. 50 కోట్లు నష్టపోయాడటని వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఆయన నష్టాల రావడం వల్ల దేశం వదిలి పారిపోయారనే పుకార్లు కూడా వస్తున్నాయి. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగవంశీ ఈ విషయాలపై స్పందిస్తూ.. "వార్-2 సినిమా వల్ల నేను భారీగా నష్టపోయానని చాలామంది అంటున్నారు.

కానీ ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. తెలుగు రైట్స్ రూ. 68కోట్లకు దక్కించుకున్నాను. మూవీ క్లోజింగ్ అయ్యేసరిగి రూ. 40 కోట్ల వరకు షేర్ వచ్చింది. అయితే యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నాకు రూ. 18కోట్లు రిటర్న్ ఇచ్చింది. బాంబే కంపెనీ అయినప్పటికీ వారు నిజాయితీగానే తిరిగి డబ్బులు ఇచ్చేశారు. 'వార్-2'వల్ల నేను నష్టపోలేదు నా డబ్బు నాకు దక్కింది" అని చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## సంగీత దర్శకుడిని మోసం చేయడం దారుణం



సోషల్ మీడియాలో ఫలానా ఆపద వచ్చిందని సెలబ్రిటీల సహాయం కోరేవాళ్ళు ఎందరో ఉంటారు. వాళ్ళు చెప్పుకున్న బాధ నిజమో కాదో కనుక్కుని తెలుసుకునేంత తీరిక అన్నిసార్లు ఉండదు. అందుకే సహాయం అందించడంలో తొందరపడితే అన్యాయంగా డబ్బు వృధా కావడం జరుగుతుంది. సంగీత దర్శకుడు జివి ప్రకాష్ కుమార్ కు ఇది అనుభవమయ్యింది. ప్రసన్న సందేశ్ అనే వ్యక్తి తన తల్లి చనిపోతే అంత్యక్రియలకు డబ్బులు లేవని ఆర్థిక సాయం కోరుతూ ట్వీట్ పెట్టాడు. ఆవిడ మృతదేహం ఫోటో కూడా ఉండటంతో జివి ప్రకాష్ గుడ్డిగా నమ్మేసి 20 వేల రూపాయలు ట్రాన్స్ ఫర్ చేశాడు. అసలు ట్విస్ట్ వేరే ఉంది.సదరు ఫోటో ఎక్కడిదా అంటూ అభిమానులు ఆరా తీస్తే అది రెండేళ్ల క్రితం చనిపోయిన ఒక పెద్దావిడదని ఏఆర్ సెర్చ్ లో దొరికేసింది. దీంతో అకారణంగా జివి ప్రకాష్ సొమ్ము దుర్మార్గుడి చేతికి చేరిందని ఫ్యాన్స్ కలత చెందుతున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో నిజమైన బాధితులకు సాయం అందకుండా పోతుంది. కరోనా సమయంలో సోనూ సూద్ ఇలాగే వేలాది మందికి సహాయం చేశారు. వాళ్ళలో ఒరిజినల్ డూప్లికేట్ రెండు రకాలూ ఉన్నారు. ఇప్పుడిది క్రమంగా ఒక వైరస్ లా మారిపోవడంతో ఎవరు పడితే వాళ్ళు స్టార్లను దర్శకులను జాలి కథలు చెప్పి మోసం చేయడం పరిపాటి అయ్యింది. ఇకపై ఏదైనా ఫైనాన్షియల్ హెల్ప్ చేసేముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇరవై వేలు జివి ప్రకాష్ కుమార్ కు పెద్ద మొత్తం కాకపోవచ్చు. కానీ అదే సొమ్ము కొందరి జీవితాలను నిలబెట్టొచ్చు. ఒకరి చదువుకు సాయపడవచ్చు. కానీ మోసగాడి అకౌంట్ లో పడ్డం వల్ల ఎంత దుర్వినియోగం అవుతోందో చెప్పనక్కర్లేదు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215